# ప్రభుత్వ భూములపై దందా

- కురవి మేజర్‌లో వెలుగుచూసిన కోట్ల అక్రమ లావాదేవీలు
- 747 సర్వే నంబర్ చుట్టూ కలకలం: బోర్డులున్నా ఆగని భూకబ్జాలు
- ఒక్క ప్లాటు – పలువురికి అమ్మకం: అమాయకుల నమ్మకమే పెట్టుబడిగా మారిందా?
- రెవెన్యూ ఉద్యోగి పాత్రపై ఆరోపణలు: అధికార పరిజ్ఞానమే అక్రమాలకు దారి తీసిందా?
- ఫిర్యాదులకే పరిమితమైన న్యాయం: కురవిలో బాధితుల వేదన, అధికారుల మౌనం
- డోర్నకల్ నియోజకవర్గంలో దందాలకు తెరలేపిన కురవి మేజర్



03


1-6-2026

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ | సంపుటి:4 సంచిక: 6





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయి ఇప్పటికే పదేళ్లు దాటుతున్నా, నదీ జలాల వివాదాలు మాత్రం ఇంకా తీరని సమస్యగానే కొనసాగుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగి మరో ఆరు నెలల్లో పన్నెండేళ్లు పూర్తవుతున్నా, నీటి పంచాయతీలు మాత్రం కొత్త కొత్త మలుపులు తిరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా గోదావరి , కృష్ణా నదీ జలాల విషయంలో ఆంధ్రప్రదే– తెలంగాణ మధ్య పోరు తీవ్రంగా సాగుతోంది. ఈ వివాదాలు కేవలం సాంకేతిక అంశాలకే పరిమితం కాకుండా, రాజకీయ సెంటిమెంట్‌గా మారడంతో పరిష్కారం మరింత క్లిష్టంగా తయారైంది.

# జల జగడం..!

## పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది

- ఏపీ ఉల్లంఘనలకు సిద్ధమైందనేది ఆరోపణ అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు
- తెలంగాణ న్యాయవాది అభిషేక్ సింఘ్వికి సుప్రీంకోర్టు సూచనలు ఇచ్చింది
- కమిటీ ఏర్పాటు చేశారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని కోరింది
- ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వి కోరారు
- వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది
- ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు రాష్ట్రాలు కొత్త నీటి ప్రాజెక్టులపై దృష్టి పెట్టాయి. పెరుగుతున్న జనాభా, సాగునీటి అవసరాలు, తాగునీటి డిమాండ్, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ కలిసి కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి దారితీస్తున్నాయి. అయితే కొత్త ప్రాజెక్టులు కట్టాలంటే నికర జలాలు ఎంత, మిగులు జలాలు ఎంత, సముద్రంలో వృథాగా కలిసే నీరు ఎంత అన్నది స్పష్టంగా తేలాల్సి ఉంది. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కుదిరిన వాటా నిష్పత్తులను పక్కనపెట్టి తెలంగాణ తనకు ఎక్కువ వాటా కావాలని కోరుతుండగా, గతంలో నిర్ణయించిన విధంగానే నీటి పంపిణీ జరగాలని ఏపీ వాదిస్తోంది. ఏపీ వాదన ప్రకారం, దిగువ రాష్ట్రంగా ఉన్న కారణంగా సముద్రంలో కలిసే వృథా నీటిని వినియోగించుకునే హక్కు తమకుందని చెబుతోంది. అదే ఆధారంగా బనకచర్ల వంటి కొత్త ప్రాజెక్టులను నిర్మించాలని భావిస్తోంది. కానీ తెలంగాణ మాత్రం దీనిని పూర్తిగా తిరస్కరిస్తోంది. తమ రాష్ట్రంలో కూడా ప్రాజెక్టులు నిర్మిస్తే మిగులు నీరు ఎంత ఉందో తేలుతుందని, సముద్రంలో కలిసే నీటిలో కూడా తమ వాటా ఉందని తెలంగాణ అభిప్రాయం. కృష్ణా జలాల విషయానికి వస్తే విభజన తర్వాత ఏపీకి 66 శాతం, తెలంగాణకు 34 శాతం వాటా కేటాయించారు. అయితే తెలంగాణ దీనిని అంగీకరించకుండా 5050 శాతం పంపిణీ కావాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు శ్రీశైలం, నాగార్జున సాగర్ వంటి ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి వినియోగంపై స్పష్టమైన నియమాలు లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని ఎక్కువగా వినియోగించడం వల్ల ఏపీలో సాగునీటి అవసరాలు దెబ్బతింటున్నాయని ఆరోపణలు ఉన్నాయి. గోదావరి జలాల విషయంలో ఏపీకి 65 శాతం, తెలంగాణకు 35 శాతం వాటాలు నిర్ణయించారు. పోలవరం కారణంగా ముంపు ప్రాంతాలు పెరుగుతాయని తెలంగాణ అభ్యంతరం తెలుపుతుండగా, ఇది జాతీయ ప్రాజెక్ట్ అని కేంద్రం ద్వారా నిర్మాణం జరుగుతోందని ఏపీ సమాధానం ఇస్తోంది. బనకచర్ల ప్రాజెక్ట్‌ను నల్లమల సాగర్‌గా పేరు మార్చి కొత్త డీపీఆర్ పంపినా, దానిపైనా అభ్యంతరాలు కొనసాగుతున్నాయి.

మిగతా 2లో..



# బస్సులో వెళ్లి సినిమా చూసిన సీఎం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు
- మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మూవీ చూసేందుకు జర్నీ చేశారు
- 'పూలే' సినిమాను వీక్షించేందుకు ఆయన బస్సులో బయల్దేరారు
- ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో ప్రసాద్ ల్యాబ్స్‌కు బయలుదేరారు
- సరదాగా మాట్లాడుతూ రేవంత్ ప్రయాణం సాగించారు
- వీవీఐపీలు అందరూ ఒకే బస్సులోప్రయాణించడం ఆసక్తిని రేకెత్తించింది
- పోలీసులు మార్గ మధ్యలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**


తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మూవీ చూసేందుకు బస్సులో జర్నీ చేశారు. సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన 'పూలే' సినిమాను వీక్షించేందుకు ఆయన బస్సులో బయల్దేరారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరూ కలిసి శాసనసభ ప్రాంగణం నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో ప్రసాద్ ల్యాబ్స్‌కు బయలుదేరారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలతో సరదాగా మాట్లాడుతూ రేవంత్ ప్రయాణం సాగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించడంతో

మిగతా 2లో..

# అమెరికాలో హైదరాబాద్ యువతి హత్య

- అమెరికాలో హైదరాబాద్ యువతి హత్యకు గురైంది
- ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అపార్ట్‌మెంట్లలో చనిపోయి కనిపించింది
- ఆమె శరీరంపై పలుచోట్ల కత్తిపోట్లు ఉండటాన్ని గుర్తించారు
- ఆమెను హైదరాబాద్‌కు చెందిన గోడిశాల నిఖితగా గుర్తించారు

02



# కవిత కొత్త పార్టీ

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కన్నీరు పెట్టుకున్నారు
- రాజీనామాను ఆమోదించాలని కన్నీటితో విజ్ఞప్తి చేశారు
- రాజీనామాకు దారితీసిన పరిణామాలను వివరించారు
- బీఆర్ఎస్ విధానాలను ప్రశ్నించినందుకు బహిష్కరించారన్నారు
- తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుందన్నారు
- తెలంగాణ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తానని తెలిపారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



ఎమ్మెల్సీ పదవికి చేసిన తన రాజీనామాను ఆమోదించాలని బీఆర్ఎస్ బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత శాసన మండలి వేదికగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి కన్నీటితో విజ్ఞప్తి చేశారు. కవిత మండలి వేదికగా తన రాజీనామాకు దారితీసిన పరిణామాలను భావోద్వేగంతో కన్నీళ్ల పర్యంతమై వివరించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్, కేసీఆర్ స్ఫూర్తితో తాను అడుగుపెట్టానని.. బతుకమ్మ ఉత్సవాల పేరుతో ఉద్యమ ఉధృతికి కృషి చేశానని తెలిపారు. 2004నుంచి రాష్ట్ర సాధనలో తెలంగాణ జాగృతి తరుపున చేసిన కృషితో పాటు చట్టసభలలో తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు బీఆర్ఎస్ ఎంపీగా, ఎమ్మెల్సీగా తను చేసిన కృషిని వివరించారు. నిజామాబాద్ ఎంపీ టికెట్ అడ్డుకోలేదని.. పార్టీ ఆదేశాల మేరకు పోటీ చేశానన్నారు. పార్టీలో తనను మొదటి రోజు నుంచే అడ్డుకునే ప్రయత్నం చేశారని కవిత కన్నీటి పర్యంతమయ్యారు. నా వద్దకు ఎప్పుడు కాంట్రాక్టర్లు, పారిశ్రామిక వేత్తల పైరవీలకు రాలేదని..బీడీ కార్మికులు, ఉద్యోగస్తులు, మహిళలు వంటి శ్రామిక వర్గాలే తనవద్దకు సహాయం కోసం వచ్చాయని, నా చేతనైనంత వరకు సహాయం చేశాయన్నారు. బీఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని, పార్టీ విధానాలను ప్రశ్నించినందుకు కక్షగట్టి పార్టీ నుంచి బహిష్కరించారని వాపోయారు. బీఆర్ఎస్ పార్టీ మౌత్ పీస్ గా ఉన్న మీడియా నాకు మద్దతుగా నిలవలేదన్నారు. ఉద్యమకారులకు బీఆర్ఎస్ పాలనలో అన్యాయం జరిగిందన్నారు. సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, అమరజ్యోతి, జిల్లా కలెక్టరేట్లు ఇలా..బీఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన ప్రతి భవనంలో అవినీతి జరిగింది అని, సిద్దిపేట, సిరిసిల్లలో ప్రారంభానికి ముందే కలెక్టరేట్లు నీటమునిగాయని కవిత విమర్శించింది. ఉద్యమ ట్యాగ్ లైన్ నీళ్లు, నిధులు, నియామకాలకు గండి కొట్టారన్నారు. పార్టీ ప్రజాప్రతినిధులు చేసిన దురాగతలపై పార్టీ అధినాయకత్వానికి తెలిపిన ప్రయోజనం లేదన్నారు. నేరెళ్ల దళితులపై దాడి..బోధన షుగర్ పార్టీ తెరవకపోవడం వంటి అన్యాయాలు జరిగాయని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నేరెళ్ల దళితులకు న్యాయం చేయడం లేదని వ్యాఖ్యానించారు.

నా తండ్రి కేసీఆర్ చుట్టు దురాగతాలను కూతురుగా నాకున్న చొరవతో ఆయనకు వివరించానని కవిత తెలిపారు. అయినా వాటిని అడ్డుకోలేదని వాపోయారు. టీఆర్ఎస్ పార్టీ పేరు మార్పు కూడా తాను అంగీకరించలేదన్నారు. తెలంగాణలో ఏం పీకి కట్టలు కట్టామని..జాతీయ స్థాయిలో ఏం చేస్తారని బీఆర్ఎస్ గా మార్చుకున్నారని కవిత విమర్శించారు. కృష్ణా, గోదావరి

మిగతా 3లో..



# కవిత పార్టీతో ఒరిగేదేం లేదు

- ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ బీజేపీ చీఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు
- పంపకాల్లో తేడాతోనే బీఆర్ఎస్ నుంచి బయటికి వచ్చిందన్నారు
- ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు
- కవిత పార్టీ వల్ల రాజకీయాల్లో వచ్చే మార్పేమీ లేదని కొట్టి పారేశారు
- బీఆర్ఎస్ అవినీతిపై విచారణ చేసేందుకు కమిషన్ వేయాలన్నారు
- బీఆర్ఎస్ అవినీతిలో కవిత అంటకాగారని ఆయన ఆరోపించారు

03

# నేను హ్యాపీగా లేను ఫ్రెండ్

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి భారత్‌ను హెచ్చరించారు
- రష్యా చమురు దిగుమతి కొనసాగిస్తే సుంకాలు పెంచుతా అన్నారు
- చమురు అంశం భారత్‌కు ఇప్పటికే తెలియజేశానని తెలిపారు
- మోదీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనని ఆయనకు తెలుసు
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ సమర్థించుకుంటూ వస్తోంది
- ఇటీవల ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది

02



# కేసీఆర్‌ను హరీశ్‌రావే ఇరికించాడు

- మంత్రి కోమటిరెడ్డి మరోసారి హరీశ్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు
- కేసీఆర్‌ను మోసం చేసి హరీశ్ రావు భారీగా దోచుకున్నాడన్నారు
- ఆ మాట స్వయంగా కవితే చెప్పిందని వెల్లడించారు
- హరీశ్ రావుకు మంత్రి పదవి ఆలస్యంగా ఇవ్వడాన్ని ప్రస్తావించారు
- ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్‌ను హరీశ్ రావు ఇరికించాడని అన్నారు
- ఇన్ని ఆరోపణలు వచ్చిన తర్వాత పార్టీకి రాజీనామా చేయాలన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మంత్రి కోమటిరెడ్డి మరోసారి హరీశ్ రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌ను మోసం చేసి హరీశ్ రావు భారీగా దోచుకున్నాడని.. స్వయంగా కవితే చెప్పిందని కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే సందర్భంలో కేసీఆర్ రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు.. హరీశ్ రావుకు మంత్రి పదవి ఆలస్యంగా ఇవ్వడంపై కోమటి రెడ్డి ప్రస్తావించారు. మరోవైపు కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్‌ను హరీశ్ రావు ఇరికించాడని, ఈ కేసు సీబీఐ

మిగతా 2లో..



# త్వరలో మావోయిస్టు రహిత తెలంగాణ

- మావోయిస్టులను లక్ష్యంగా డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు
- సాయుధ పోరాటం ఇక ప్రయోజనం లేనిదిగా మారిందన్నారు
- పోరాటం చేయలేని స్థితి ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు

05



# కేసీఆర్‌ను హరీశ్‌రావే ఇరికించాడు

( మొదటిపేజీ తరువాయి )
వరకు వెళ్లిందని కవిత అంటుంది అంటూ కోమటిరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హరీష్ మంచోడు, అతడికి పోర్ట్‌ఫోలియో సీఎం నిర్ణయమే అని కేటీఆర్ ఎందుకు చెప్పలేదు అంటూ ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇన్ని ఆరోపణలు వచ్చిన తర్వాత హరీష్ రావు సిగ్గుతో పార్టీకి రాజీనామా చేయాలి. కానీ సిగ్గు లేకుండా హరీష్ రావు ప్రజెంటేషన్ ఇస్తున్నాడంటూ తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

కొన్ని రోజుల క్రితం తనకు సీఎం రేవంత్ రెడ్డి అంటే గౌరవమని సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని ఎవరు ఏమన్నా అంటే కౌంటర్ ఇస్తానన్నారు. మంత్రి పదవి కోసం తాను ఏ రోజు పాకులాడలేదని చెప్పారు. మంత్రి పదవి కావాలంటూ తాను ఎవరిని అడగలేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం మంత్రి పదవినే తాను త్యాగం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనకు, తన తమ్మునికి మధ్య ఎటువంటి గొడవలు లేవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుండబద్దలు కొట్టారు.

ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సీఎం స్పందనపై కవిత కాస్తా ఘాటుగా స్పందించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ వదిలిన బాణం కవిత అని ఆయన అభివర్ణించారు. కవిత కన్ఫ్యూజన్‌లో ఉండి ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తోందని వ్యంగ్యంగా అన్నారు. కవిత ఏ పార్టీలో ఉందో స్పష్టం చేయాలంటూ మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. తన తండ్రి మీద సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె.. హరీష్ రావు మీద చేసిన వ్యాఖ్యలపై ఎందుకు స్పందించలేదు? అంటూ కవితను ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని హైదరాబాద్‌విజయవాడ రహదారిలో వాహనదారులకు టోల్ వసూళ్ల నుంచి మినహాయింపు ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఆంధ్రా ప్రాంతానికి వెళ్లే వాహనాలకే టోల్ మినహాయింపు అడగడం ఏమిటని, కరీంనగర్, ఆదిలాబాద్, బెంగళూరు తదితర మార్గాల్లో వెళ్లే వాహనాలకు టోల్ మినహాయింపు ఇవ్వాలని ఎందుకు కోరలేదని పలువురు ఆయనను ప్రశ్నిస్తున్నారు. ఈ విమర్శలపై మంత్రి కోమటిరెడ్డి స్పందిస్తూ.. సోషల్ మీడియాలో ఎవరో చేసే ప్రచారాన్ని పట్టించుకోబోనని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా హైదరాబాద్‌విజయవాడ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఆ రహదారిలో టోల్ వసూళ్ల నుంచి వాహనదారులకు మినహాయింపు ఇవ్వాలని ఇప్పటికే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాశానని గుర్తుచేశారు. మేడారం జాతరకు వెళ్లే భక్తుల వాహనాలకు కూడా టోల్ మినహాయింపును కోరే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(ఎన్ఏసీ), ఈజీఎంఎం సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నిర్మాణరంగ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి కలిపిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. 18 నుంచి 35 ఏండ్లలోపు వయసు ఉన్న గ్రామీణ తెలంగాణ యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. వారధి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ ఇంజినీరింగ్ యువతకు ఫినిషింగ్ సూల్, ఎంఈపీ టెక్నీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, ఉపాధి కల్పన ఇస్తున్నట్టు తెలిపారు. మూడు నెలల శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సౌకర్యాలతోపాటు న్యాక్ సర్టిఫికెట్, ఆకర్షణీయమైన వేతనంతో నిర్మాణరంగంలో ఉద్యోగం కల్పించనున్నట్టు తెలిపారు. 15వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# నేను హ్యాపీగా లేను ఫ్రెండ్

**విశాలభారతి, ఇంటర్నేషనల్:**

రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగిస్తే భారత్‌పై సుంకాలు (టారిఫ్‌లు) పెంచేందుకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ మేరకు ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. ఎయిర్‌ఫోర్స్ వన్‌లో ప్రయాణిస్తున్న సమయంలో మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ పలు వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు అంశంలో తన అసంతృప్తిని భారత్‌కు ఇప్పటికే తెలియజేశానని తెలిపారు. "ప్రధాని మోదీ మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. వారు రష్యాతో వ్యాపారం కొనసాగిస్తే మనం టారిఫ్‌లను చాలా వేగంగా పెంచుతాం" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో క్లిప్‌ను శ్వేతసౌధం అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేయడం గమనార్హం. భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న తరుణంలో ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల అమెరికా వెనెజువెలాలో చేపట్టిన సైనిక చర్యల నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా చమురు రాజకీయాలు మరోసారి తెరపైకి వచ్చాయి. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశంగా వెనెజువెలా గుర్తింపు పొందింది. ఓపెక్ అంచనాల ప్రకారం, వెనెజువెలా వద్ద సుమారు 300 బిలియన్ బ్యారెళ్లకు పైగా నిర్ధారిత చమురు నిల్వలు ఉన్నాయి. ఇది ప్రపంచ చమురు నిల్వల్లో దాదాపు 17 శాతం.



అయితే అమెరికా ఆంక్షలు, పెట్టుబడుల కొరత కారణంగా అక్కడ చమురు ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం రోజుకు దాదాపు 10 లక్షల బ్యారెళ్లకే ఉత్పత్తి పరిమితమైంది. ఈ నేపథ్యంలో రష్యా, వెనెజువెలా వంటి దేశాల చమురు ఎగుమతులు, వాటిపై ఆంక్షలు అమెరికా విదేశాంగ విధానంలో కీలకంగా మారాయి. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ సమర్థించుకుంటూ వస్తోంది. దేశీయ ఇంధన అవసరాల దృష్ట్యా తక్కువ ధరకు లభిస్తున్న చమురును కొనుగోలు చేయడం తప్పనిసరి అని న్యూఢిల్లీ స్పష్టం చేస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా చమురుపై పశ్చిమ దేశాలు ఆంక్షలు విధించడంతో, భారత్ రాయితీ ధరలకు చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే దీనిపై వాషింగ్టన్‌లో అసంతృప్తి పెరుగుతోంది. భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగించడం అమెరికా ఆంక్షల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల్లో వేగం కొనసాగించాలని ఇరువురు నేతలు అంగీకరించారు. అదే సమయంలో భారత్ అమెరికా అధికారుల మధ్య తాజా వాణిజ్య చర్చలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ చర్చల ఉద్దేశం, సుంకాలకు సంబంధించిన దీర్ఘకాల వివాదాలకు పరిష్కారం కనుగొనడమే. అయితే ఈ చర్చలకు ముందు రోజులలోనే ట్రంప్ భారత్ నుంచి బియ్యం దిగుమతులపై కొత్త టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించడం గమనార్హం. భారతదేశం, చైనా, థాయ్‌లాండ్ దేశాలు తక్కువ ధరలకు బియ్యం ఎగుమతి చేస్తూ అమెరికా రైతులను నష్టపరుస్తున్నాయంటూ వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో ఓ రైతు ప్రతినిధి ఫిర్యాదు చేయడంతో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు, రష్యా అధ్యక్షుడు పుతిన్ నివాసంపై గతవారం ఉక్రెయిన్ దాడి చేసినట్లు మాస్కో చేసిన ఆరోపణలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఖండించారు. పుతిన్ నివాసాన్ని ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకోలేదని వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా జాతీయ భద్రతా అధికారులు నిర్ధరించారని ట్రంప్ చెప్పారు. గతవారం నోవ్‌గొరొడ్ ప్రాంతంలోని పుతిన్ నివాసంపై 91 దీర్ఘశ్రేణి డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి చేసిందని రష్యా ఆరోపించింది. దీనిని ఉగ్రదాడిగా పేర్కొన్న మాస్కో, ఉక్రెయిన్‌పై సరైన సమయంలో దాడిచేసే హక్కు తమకు ఉందని పేర్కొంది. అయితే ఈ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ఖండించింది. ఇదంతా అవాస్తవమని వెల్లడించింది.

# అమెరికాలో హైదరాబాద్ యువతి హత్య

- **అమెరికాలో హైదరాబాద్ యువతి హత్యకు గురైంది**
- **ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అపార్ట్‌మెంట్లలో చనిపోయి కనిపించింది**
- **ఆమె శరీరంపై పలుచోట్ల కత్తిపోట్లు ఉండటాన్ని గుర్తించారు**
- **ఆమెను హైదరాబాద్‌కు చెందిన గోడిశాల నిఖితగా గుర్తించారు**
- **నిఖిత హైదరాబాద్ జేఎన్‌టీయూ నుంచి ఫార్మసీ డిగ్రీ పొందారు**
- **భారత్‌లో మూడేళ్ల పాటు ఓ ప్రముఖ ఆసుపత్రిలో పనిచేశారు**
- **నిఖిత కనిపించడం లేదని ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ ఫిర్యాదు చేశాడు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన యువతి గోడిశాల నిఖిత హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ శర్మను ఇంటర్‌పోల్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అతడిపై అమెరికా పోలీసులు అరెస్టు వారెంట్‌ను జారీ చేసిన సంగతి విదితమే. కుమార్తె మృతదేహాన్ని హైదరాబాద్‌కు రప్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపించాలని బాధితురాలి తండ్రి విజ్ఞప్తి చేశారు. 27 ఏళ్ల గోడిశాల నిఖిత మేరీల్యాండ్‌లో అనుమానాస్పద రీతిలో మృతిచెందిన సంగతి తెలిసిందే. డిసెంబరు 31వ తేదీ నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3న ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ అర్జున్ శర్మ అపార్ట్‌మెంట్‌లో గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉన్నట్లుగా అమెరికా పోలీసులు వివరించారు. అర్జున్ శర్మనే ఆమెను హత్య చేసి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే, నిఖిత అదృశ్యంపై జనవరి 2వ తేదీన అర్జున్ స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. అదే రోజున అతడు భారతదేశానికి తిరిగి వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. దీంతో అతడిపై అరెస్ట్ వారెంట్‌ను జారీ చేయగా తాజాగా ఇంటర్‌పోల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిఖిత తండ్రి మాట్లాడుతూ నా కుమార్తె నిఖితకి ఆ అబ్బాయి అర్జున్ శర్మకు ఎలాంటి రిలేషన్ లేదు. ఒకప్పుడు అతడు రూం మేట్‌గా ఉండేవాడు. గతంలో ఇద్దరు వారి స్నేహితులతో కలిసి ఒకే ఇంట్లో ఉన్నారు. డబ్బుల విషయంలో జరిగిన గొడవ వల్లనే ఆమెను హత్య చేశాడు. దయచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నా కుమార్తె నిఖిత మృతదేహాన్ని హైదరాబాద్‌కు తీసుకురావాలని కోరుతున్నా. నిందితుడిని కఠినంగా శిక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. అమెరికాలో హైదరాబాద్ యువతి అనుమానాస్పద రీతిలో మృతిచెందింది. నగరానికి చెందిన 27 ఏళ్ల గోడిశాల నిఖిత మేరీల్యాండ్‌లోని తన మాజీ బాయ్‌ఫ్రెండ్ అయిన అర్జున్ శర్మ అపార్టుమెంట్‌లో విగతజీవిగా కన్పించింది. కొత్త సంవత్సరం వేడుకల సమయం నుంచి కన్పించకుండా పోయిన ఆమె మృతదేహాన్ని జనవరి 3వ తేదీన పోలీసులు గుర్తించారు. నిఖితను ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ 26 ఏళ్ల అర్జున్ శర్మ హత్య చేసి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. నిఖిత కన్పించడం లేదంటూ జనవరి 2వ తేదీన అర్జున్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాను చివరిసారిగా ఆమెను ఎల్లికాట్ సిటీలో డిసెంబరు 31 తేదీన చూశానని చెప్పాడు. ఇదిలా ఉండగా ఫిర్యాదు చేసిన అర్జున్ అదే రోజు భారత్‌కు పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అతడిపై అనుమానం వచ్చి సెర్చ్ వారెంటు జారీ చేసిన అధికారులు అతడి అపార్టుమెంట్‌ను తనిఖీ చేయగా నిఖిత మృతదేహం ఉన్నట్లుగా గుర్తించారు.

మృతురాలి శరీరంపై కాలిన గాయాలున్నాయి. డిసెంబరు 31వ తేదీనే ఆమెను అర్జున్ హత్య చేసి ఉంటాడని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. అయితే హత్యకు గల కారణాలు తెలియరాలేదు. భారత్‌కు పరారైన అర్జున్‌ను గుర్తించేందుకు పోలీసులు ఫెడరల్ అధికారుల సాయాన్ని కోరారు. నిఖిత కుటుంబ మూలాలు సికింద్రాబాద్‌లో ఉన్నట్లుగా ఆమె సామాజిక మాధ్యమాల ఖాతాల ఆధారంగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా నిఖిత మృతిపై అమెరికాలోని భారత ఎంబసీ స్పందించింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆమె కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించి స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలిపింది. మేరీల్యాండ్‌లోని వెడా హెల్త్‌లో నిఖిత డేటా అండ్ స్ట్రాటజీ అనలిస్ట్‌గా పనిచేసింది. గతేడాది ఫిబ్రవరిలో ఈ కంపెనీలో చేరిన ఆమె.. ఉత్తమ పనితీరుకు గానూ 'ఆల్‌ఇన్ అవార్డు' అందుకుంది. జేఎన్‌టీయూలో నిఖిత ఫార్మసీ చదువుకుంది. భారత్‌లో మూడేళ్ల పాటు ఓ ప్రముఖ ఆసుపత్రిలో పనిచేసినట్లు ఆమె లింక్డిన్ ఖాతాతో తెలిసింది. అనంతరం మాస్టర్స్ చదువుకునేందుకు అమెరికాకు వెళ్లింది. అమెరికాలో హత్యకు గురైన హైదరాబాద్ వాసి నికిత తండ్రి ఆనంద్ మీడియాతో మాట్లాడారు. గోడిశాల నిఖిత హత్యకు గురైన ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఈ విషయం తెలిసిన వెంటనే జర్మనీ పర్యటనలో ఉన్న విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్‌తో మాట్లాడినట్లుగా ఆయన తెలిపారు. గోడిశాల నికిత భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారతదేశానికి తీసుకొచ్చేందుకు సహకరించాలని కోరినట్లుగా ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. దిల్లీలోని మా కార్యాలయం, తెలంగాణ బీజేపీ ఆఫీసు ఈ విషయంలో నిఖిత కుటుంబ సభ్యులతో నిరంతరం మాట్లాడుతూ అవసరమైన సహకారాన్ని అందిస్తున్నట్లుగా తెలిపారు.

# భద్రాద్రిలో గంజాయి కలకలం

- **ఒకేరోజు రెండు వేరు వేరు ప్రాంతాలలో గంజాయి పట్టివేత**
- **గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్న పోలీస్,ఎక్సైజ్ ఎంపోర్స్మెంట్ అధికారులు**

**భద్రాద్రిజిల్లా ప్రతినిధి, విశాలభారతి:**




గంజాయి మహమ్మారిని కట్టడి చేయడంలో అధికారులు ఎంత శ్రమించినా గంజాయి రవాణా మాత్రం ఆగడంలేదు. ఏదోఒక విధంగా సరిహద్దులు దాటుతూనే ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో సోమవారం జరిగిన ఒక రోడ్డు ప్రమాదం గంజాయి స్మగ్లింగ్‌ను బయట పెట్టింది. అతివేగమే ప్రమాదానికి కారణం కాగా,ఈ ఘటనలో సుమారు 20 కిలోల గంజాయి పోలీసులకు చిక్కింది.స్థానికులు,పోలీసుల కథనం ప్రకారం. సోమవారం భద్రాచలం నుండి సారపాక వైపు ఒక ద్విచక్ర వాహనం అతివేగంగా వస్తోంది. సారపాక సెంటర్ ప్రాంతానికి చేరుకోగానే, వాహనం అదుపుతప్పి కింద పడిపోయింది.ఈ ప్రమాదం జరిగిన సమయంలో బైక్‌పై ఉన్న బ్యాగులు కిందపడిపోవడంతో, అందులో ప్యాక్ చేసి ఉన్న సుమారు 20 కేజీల గంజాయి బయటపడింది.దీన్ని చూసిన స్థానికులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.ఒకరు పరారీ.. మరొకరు పోలీసుల అదుపులో.ప్రమాదం జరిగిన వెంటనే అప్రమత్తమైన నిందితుల్లో ఒకరు అక్కడి నుంచి చాకచక్యంగా పరారయ్యారు.అయితే,ద్విచక్ర వాహనంపై ఉన్న రెండో వ్యక్తిని స్థానికుల సహకారంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని గంజాయిని, వాహనాన్ని స్వాధీనం చేసుకుని,కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.అదుపులో ఉన్న వ్యక్తిని విచారించడం ద్వారా ఈ గంజాయి ఎక్కడి నుండి వస్తోంది? ఎక్కడికి తరలిస్తున్నారు? అనే వివరాలు సేకరిస్తున్నారు.ఈ స్మగ్లింగ్ వెనుక ఇంకా ఎవరి ప్రమేయం ఉందనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు.

**పాల్వంచ లో 7.5 కేజీల ఎండు గంజాయి లభ్యం**

అదేరోజు అదేతరహాలో పాల్వంచ లో ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న 7.4 kg ల ఎండు గంజాయిని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ జి. గణేష్, ఏఈఎస్కే.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై సిహెచ్.శ్రీహరిరావు మరియు సిబ్బంది కలిసి పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన కదనం ప్రకారం పాల్వంచ పట్టణ శివారు కేశవాపురం గ్రామ పంచాయతీ ఆఫీసు ఎదురుగా తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం(TG 28 H 5665 ) ను ఆపి తనిఖీ చేయగా దానిలో 7.4 kg ల ఎండు గంజాయి లభ్యమైంది.ఇట్టి గంజాయి ని పాల్వంచ పట్టణానికి చెందిన వ్యక్తులు గొల్లపల్లి సాంబ శివరావు ,భూక్య శ్రీహరి పోతుల చిన్నీలు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి పాల్వంచకు తరలిస్తూ పట్టుబడినారు.

# బస్సులో వెళ్లి సినిమా చూసిన సీఎం

( మొదటిపేజీ తరువాయి )
పోలీసులు మార్గ మధ్యలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. వీవీఐపీలు అందరూ ఒకే బస్సులో సామాన్యుల తరహాలో ప్రయాణించడం ఆసక్తిని రేకెత్తించింది.సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీబాయి పూలే సమాజం కోసం చేసిన త్యాగాలను ఈ సినిమా కళ్లకు కట్టినట్లు చూపించింది. ప్రముఖ దర్శకుడు అనంత్ మహదేవన్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. పూలే పాత్రలో ప్రతీక్ గాంధీ, సావిత్రీబాయి సావిత్రీబాయి పాత్రలో పత్రలేఖ పాల్ నటించారు. వీరిద్దరి నటన చిత్రానికి హైలెట్‌గా నిలిచింది. హిందీ భాషలో రూపొందిన ఈ చిత్రం 2025 ఏప్రిల్ 25న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. జీ స్టూడియోస్, డ్యాన్సింగ్ శివ ఫిల్మ్స్, కింగ్స్ మెన్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని నిర్మించారు. దేశంలో కుల నిర్మూలన కోసం పూలే చేసిన పోరాటం, ముఖ్యంగా మహిళా విద్య కోసం సావిత్రీబాయి పూలే ఎదుర్కొన్న సవాళ్లను సినిమాలో ఎంతో భావోద్వేగంగా చిత్రీకరించారు. సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వారు పడ్డ కష్టాలను నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. సినిమా వీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పూలే దంపతుల సేవలను కొనియాడారు. సావిత్రీబాయి పూలే 1831 జనవరి 3న నైగాన్, మహారాష్ట్ర (ప్రస్తుతం సతారా జిల్లా)లో జన్మించారు. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లా లో బోధన్, నాందేడ్ కొండల్ వాడి ప్రాంతంలో, ఆదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు. బోధన్ ప్రాంతపు మున్నూరుకాపులు వీరికి చుట్టాలు. ఆమె భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రిగా పేరుగాంచారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య సాయిత్రి బాయి పూలే. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన గొప్ప వ్యక్తి ఆమె. విద్య ద్వారానే స్త్రీకి విముక్తి లభిస్తుందని



నమ్మారు. ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణ వాద సంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించారు. అలాంటి ఆదర్శ వంతురాలైన సావిత్రీబాయి పులే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏటా జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించింది. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో 50 శాతానికిపైగా మహిళా ఉపాధ్యాయులే ఉండటంతో.. వారికి ప్రాధాన్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

దేశ సాంఘిక సంస్కరణోద్యమంలో పూలే దంపతుల పాత్ర మరువలేనిది. నాటి పరిస్థితుల్లో స్త్రీలను ఏ విధంగా అణిచివేశారో అందరికీ తెలిసిందే. “ఆడదంటే.. వంటింటి కుందేలు” అనే సామెత ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటుంది. కనీసం భారత రాజ్యాంగంలో కల్పించిన ఆ కాలంలో వక్‌స్వాతంత్ర్యపు హక్కు కూడా వారికి లేదు. అలాంటి పరిస్థితుల్లో ఓ స్త్రీ అయి ఉండి.. సామాజిక రుగ్మతలను పారదోలేందుకు విస్తృతంగా కృషిచేశారు సావిత్రి బాయి పూలే. ఆమెకు తొమ్మిదేళ్ల వయసులో పదమూడేళ్ల జ్యోతి రావు పూలేతో (1840) వివాహం జరిగింది. వివాహానంతరం అభ్యుదయ భావాలున్న జ్యోతి రావు పూలే, సావిత్రి బాయి పూలేతో కలసి సాంఘిక సంస్కరణోద్యమంలో నూతన ఒరవడికి తెర లేపారు. ఈమె వివాహానంతరం ఇంట్లోనే విద్యాభ్యాసం ప్రారంభించారు.

1847లో ఉపాధ్యాయురాలిగా శిక్షణ పొందారు. 1848లో భర్త జ్యోతి రావు పూలేతో కలసి పూణేలో అణచివేతకు గురవుతున్న బాలికల కోసం పాఠశాలను ప్రారంభించారు. కేవలం తొమ్మిది మంది బాలికలతో ఈ పాఠశాల ప్రారంభమైంది. అంచలంచెలుగా విస్తరిస్తూ.. పూణె, సతారా, అహ్మదా నగర్‌లలో మరికొన్ని పాఠశాలలు వెలిశాయి. పాఠశాలకు వెళ్లేటప్పుడు సనాతన చాందసవాదుల కారణంగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఆమెను మార్గ మధ్యలో ఆపి అసభ్యకరమైన పదజాలంతో దూషించేవారు. రాళ్లతో దాడి చేసేవాళ్లు. పేడ నీళ్ళు చల్లి అవమానించేవారు. అయినా సరే వెనుకడుగు వేయలేదు. తన సంకల్పం విడవ లేదు.. తన సంచిలో అదనంగా మరో చీర పెట్టుకెళ్లి పాఠశాల దగ్గర మార్చుకునేవారు. వారు మొక్కవోని దీక్షతో ఎంతో మంది మహిళలను విద్యావంతులుగా మార్చేందుకు శ్రీకారం చుట్టారు. బాల్య వివాహాలను వ్యతిరేకించారు. చిన్న వయసులో వివాహం చేయటం వలన ప్రసవించే శక్తి లేక అనేకమంది బాలికలు ప్రాణాలు కోల్పోతున్నారని, చిన్న వయసులో భర్తను కోల్పోయిన వాళ్ళు వితంతువులుగా జీవితాన్ని గడపాల్సి వస్తుందనే వాదన దృఢంగా వినిపించారు. వితంతువులను హీనంగా చూస్తూ, గుండు గీయించి తెల్ల చీర కట్టించి, వారిని అశుభ సంకేతంగా చిత్రించేవారు.

# జల జగడం..!

( మొదటిపేజీ తరువాయి )
ఈ వివాదాల మధ్య కోర్టు కేసులు, గ్రీన్ ట్రిబ్యునల్ స్టేలు కారణంగా ప్రాజెక్టులు నిలిచిపోతున్నాయి. అంచనా వ్యయాలు పెరుగుతుండగా, రైతులు నీటి హక్కులు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. సెంట్రల్ వాటర్ కమిషన్ చైర్మన్ నేతృత్వంలో ఏర్పడిన ఈ కమిటీకి రెండు రాష్ట్రాల అధికారులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ నివేదిక ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న ఆశ ఉన్నా, రాజకీయ సెంటిమెంట్లు అడ్డంకిగా మారతాయా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. ఏదేమైనా కేంద్ర జోక్యంతో అయినా ఈ జల జగడాలకు ముగింపు పడాలని ప్రజలు కోరుకుంటున్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును తానే అడ్డుకున్నానని, తన పోరాటం వల్లే



ఈ ప్రాజెక్టు ఆగిపోయిందని, తనపై గౌరవంతో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిలిపివేశారంటూ తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ వివాదాస్పదంగా మారాయి. ఏపీ రాజకీయాల్లో చర్చకు దారి తీశాయి. ఐతే రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించింది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు గత వైసీపీ ప్రభుత్వం, అప్పటి సీఎం జగన్ హయాంలోనే నిలిచిపోయాయని స్పష్టం చేసింది. ఎలాంటి అనుమతులు లేకుండానే జగన్ సర్కార్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు మొదలు పెట్టిందని గుర్తు చేసింది. అంతేకాదు, రోజుకు 3 టీఎంసీల నీటి తరలింపు అంటూ జగన్ చేసిన ప్రకటనలతో అప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కార్ ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా కోర్టులు, ఎన్జీటీ సహా పలు స్థాయిల్లో కేసులు వేసిందని, దీంతో అనుమతులు లేని కారణంగా ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆపేయాలని ఆదేశాలిచ్చిందని కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. చంద్రబాబు సెంట్రిక్‌గా తెలంగాణ రాజకీయాలు నడుపుతూ లబ్ధి పొందేందుకు ఆ రాష్ట్రంలోని అధికార, విపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయని ఏపీ ప్రభుత్వం విమర్శించింది. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండబోదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో సహా వాస్తవాలు బయటపెడతామని ఏపీ ప్రభుత్వం తేల్చిచెప్పింది. అయితే సోమవారం పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ‘‘ఏపీ ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోంది. కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదు. ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయి. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ. ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయి. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించింది’’ అని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. ‘‘భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా ఇల్లు నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు’’ అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు.

# కవిత పార్టీతో ఒరిగేదేం లేదు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పంపకాల్లో తేడాతోనే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బయటికి వెళ్లినట్టు తెలంగాణ బీజేపీ చీఫ్ రామచంద్రరావు అన్నారు. శాసన మండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భావోద్వేగ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ తీవ్ర ద్రోహం చేసిందని ఆరోపించారు. అలాగే అన్యాయంగా తనపై లిక్కర్ స్కామ్‌లో జైలుకు పంపినట్టు ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో కవితపై ఆ పార్టీ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు మండిపడ్డారు. కవిత కొత్త పార్టీ పెట్టడంపై ఆయన దెప్పి పొడిచారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చన్నారు. అయితే కవిత పెట్టే పార్టీ వల్ల తెలంగాణ రాజకీయాల్లో వచ్చే మార్పేమీ లేదని ఆయన కొట్టిపారేశారు. అలాగే బీఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని కవిత తీవ్ర ఆరోపణలపై మాత్రం



ఆయన సానుకూలంగా స్పందించారు. బీఆర్ఎస్ పాలనలో సాగిన అవినీతిపై విచారణ చేసేందుకు రేవంత్‌రెడ్డి సర్కార్ కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. అలాగే అవినీతికి సంబంధించిన ఆధారాలను విచారణ కమిషన్‌కు ఇవ్వాలని కవితకు తెలంగాణ బీజేపీ చీఫ్ సూచించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతిలో కవిత అంటకాగారని ఆయన ఆరోపించారు. అయితే అవినీతి పంపకాల్లో తేడా వల్లే బీఆర్ఎస్ నుంచి ఆమె బయటికి వెళ్లారన్నారు. లిక్కర్ వ్యాపారం చేసి కవిత జైలుకు వెళ్లినట్టు రామచంద్రరావు ఆరోపించారు. లిక్కర్‌లో కవిత బాగా డబ్బు సంపాదించినట్టు ఆయన ఆరోపణలు గుప్పించారు. అయినా కవిత జైలుకెళ్లడానికి, బీజేపీకి ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. రాజకీయ పార్టీలు జైల్లో వేయవని ఆయన హితవు చెప్పారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సోమవారం శాసనమండలిలో ఆమె మాట్లాడిన తీరు.. వెళ్లగక్కిన ఆవేదన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు పార్టీలో కీలక శక్తిగా ఉన్న కవిత.. నేడు సొంత పార్టీపైనే తీవ్ర విమర్శలు చేస్తూ కంటతడి పెట్టుకోవడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. శాసనమండలి వేదికగా కవిత తన రాజీనామాను ఆమోదించాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో తనకు ఎదురైన చేదు అనుభవాలను ఏకరువు పెట్టారు. పార్టీలో తనను అణగదొక్కే ప్రయత్నం జరిగిందని.. స్వేచ్ఛగా పనిచేయనివ్వకుండా అనేక ఆంక్షలు విధించారని ఆమె ఆరోపించారు. ఎనిమిదేళ్లుగా తాను ప్రజల కోసం చేస్తున్న పోరాటాన్ని పార్టీలోని కొందరు అడ్డుకున్నారని.. ప్రశ్నిస్తున్నాననే నెపంతో తనపై కక్షగట్టారని ఆమె వాపోయారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఉండే పత్రికలు, టీవీ ఛానెళ్లు తనను ఏనాడూ ప్రోత్సహించలేదని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. 'నేను ఎప్పుడూ టికెట్ కోసం అడుక్కోలేదు. ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ వస్తే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని నమ్మి పనిచేశాను. కానీ.. పార్టీ మౌత్‌పీస్‌లుగా ఉన్న సంస్థలు నాకు మద్దతు ఇవ్వకపోగా.. నా రాజకీయ ఎదుగుదలకు అడ్డంకులు సృష్టించాయి' అని ఆమె పేర్కొన్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని వివరిస్తూ నిండు సభలోనే ఆమె కన్నీరు పెట్టుకున్నారు. పార్టీ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత కవిత మరింత దూకుడుగా స్పందించారు. 'ఇది ఆస్తుల పంచాయితీ కాదు.. ఇది నా ఆత్మగౌరవ పోరాటం' అని కవిత స్పష్టం చేశారు. తన ఇద్దరు కొడుకులపై, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిపై ప్రమాణం చేసి చెబుతున్నానని.. నైతికత లేని పార్టీలో తాను ఉండలేనని ఆమె తెగేసి చెప్పారు. సస్పెన్షన్ చేసే ముందు తన వివరణ కూడా కోరలేదని.. ఇలాంటి పద్ధతులు పాటించని పార్టీ నుంచి బయటకు వచ్చినందుకు సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

# ప్రభుత్వ భూములపై దందా

- కురవి మేజర్‌లో వెలుగుచూసిన కోట్ల అక్రమ లావాదేవీలు
- 747 సర్వే నంబర్ చుట్టూ కలకలం: బోర్డులున్నా ఆగని భూకబ్జాలు
- ఒక్క ప్లాటు – పలువురికి అమ్మకం: అమాయకుల నమ్మకమే పెట్టుబడిగా మారిందా?
- రెవెన్యూ ఉద్యోగి పాత్రపై ఆరోపణలు: అధికార పరిజ్ఞానమే అక్రమాలకు దారి తీసిందా?
- ఫిర్యాదులకే పరిమితమైన న్యాయం: కురవిలో బాధితుల వేదన, అధికారుల మౌనం
- డోర్నకల్ నియోజకవర్గంలో దందాలకు తెరలేపిన కురవి మేజర్







**కురవి, విశాలభారతి:**

డోర్నకల్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఒకదాని తర్వాత ఒకటి ప్రైవేటు చేతుల్లోకి జారుతున్నాయన్న ఆరోపణలు ప్రజలను ఉలిక్కిపడేలా చేస్తున్నాయి. పేదల కోసం కేటాయించిన భూములు నేడు కోట్ల రూపాయల విలువైన రియల్ ఎస్టేట్‌గా మారుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో కురవి మండలంలోని కురవి మేజర్ గ్రామపంచాయతీ కేంద్రంగా వెలుగులోకి వచ్చిన వ్యవహారం జిల్లా అంతటా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ భూముల రక్షణకు ఉన్న వ్యవస్థలు ఎక్కడ విఫలమయ్యాయన్న ప్రశ్నలు ప్రజల్లో మోగుతున్నాయి.

**747 సర్వే నంబర్ బోర్డులున్నా దందా ఆగలేదా? ప్రభుత్వ హెచ్చరికలకు లెక్కలేదా?**

కురవి మేజర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 747 భూమి ప్రభుత్వానిదేనని రెవెన్యూ శాఖ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఈ భూమిపై "ప్రభుత్వ స్థలం - ఆక్రమణ నిషేధం" అంటూ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, అవి అక్రమాలకు అడ్డు కాకపోవడం గమనార్హం. భూమిని ఆక్రమించి, ప్లాట్లుగా విభజించి, అమ్మకాలు జరిపినట్లు ఆరోపణలు రావడం అధికార యంత్రాంగ పనితీరుపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తోంది. ప్రభుత్వ భూమిపై ఇలా నిర్బంధాలు లేని దందా ఎలా సాగిందన్నది కీలక ప్రశ్నగా మారింది.

**అమాయకుల నమ్మకమే దందాకు పెట్టుబడిగా మారిందా?**

ఈ అక్రమ వ్యవహారంలో అత్యంత కలవరపెట్టే అంశం ఒక్కో ప్లాటును నలుగురు-ఐదుగురికి విక్రయించినట్టు వినిపిస్తున్న ఆరోపణలే. ఒకే స్థలాన్ని చూపించి వేర్వేరు వ్యక్తుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేయడం జరిగిందని బాధితులు వాపోతున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా సాగిందన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. జీవితంలో ఒక చిన్న ఇంటి కలతో వచ్చిన వారు నేడు న్యాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

**అధికార పరిజ్ఞానమే అక్రమాలకు దారి తీసిందా?**

ఈ భూ లావాదేవీల వెనుక గతంలో కురవి గ్రామంలో వీఆర్ఏగా పనిచేసిన గంగారబోయిన కృష్ణ పాత్ర ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సర్వే నంబర్లు, రికార్డులు, పహానీలు తెలిసిన వ్యక్తి కావడం వల్లే ఈ అక్రమాలకు మార్గం సుగమమైందన్న వాదనలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసిన వ్యక్తి పేరు ఇలాంటి ఆరోపణల్లో వినిపించడం ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత మోసమా? లేక వ్యవస్థలో ఉన్న లోపాల ఫలితమా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**1980–81 పహానీనే ఆధారమా?**

1980-81 పహానీ రికార్డుల ప్రకారం గంగారబోయిన భద్రయ్యకు ప్రభుత్వం జీవనోపాధి కోసం 20 గుంటల అసైన్డ్ భూమిని కేటాయించింది. అసైన్డ్ భూమిని అమ్మకూడదన్న నిబంధనలు ఉన్నప్పటికీ, అదే భూమి తరతరాలుగా చేతులు మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చివరకు అదే ఆధారంగా ప్రభుత్వ భూములపై హక్కులు చెప్పుకొని ప్లాట్ల విక్రయాలు జరిపారన్న ప్రచారం ఉంది. ఒక చిన్న కేటాయింపు ఎలా భారీ దందాకు పునాదిగా మారిందన్నది లోతైన విచారణ కోరుకునే అంశంగా మారింది.

**మోసంతో చెల్లాచెదురైన కుటుంబ జీవితం..**

బాధితుడు గుగులోతు క్రాంతి కథ ఈ దందా ఎంత దారుణంగా ప్రజల జీవితాలను ప్రభావితం చేసిందో చెప్పే ఉదాహరణ. తన భార్య పేరుమీద ప్లాటు కోసం రూ.3.50 లక్షలు చెల్లించినట్లు ఆయన వెల్లడించారు. డిజిటల్ లావాదేవీలు, నగదు చెల్లింపుల వివరాలు కూడా పోలీసులకు అందించారు. కానీ ప్రభుత్వ భూమి అన్న విషయం బయటపడిన తర్వాత తన ప్రశ్నలకు బెదిరింపులే ఎదురయ్యాయని క్రాంతి వేదన వ్యక్తం చేశాడు. ఈ మోసం వల్ల తన కుటుంబమే విడిపోయిందని, తన జీవితం తారుమారైందని ఆయన ఆవేదన కలిగించే రీతిలో వివరించాడు.

**బాధితుల ఫిర్యాదులకు స్పందన ఎక్కడ?**

క్రాంతి ఫిర్యాదు మేరకు ఐపీసీ 420 సెక్షన్ కింద కేసు నమోదు అయినప్పటికీ, ఇంకా అనేక మంది బాధితులు ముందుకు రావడానికి భయపడుతున్నట్టు సమాచారం. కలెక్టర్, జిల్లా ఎస్పీకి ఫిర్యాదులు చేసినా ఫలితం లేదన్న వాపోట్లు వినిపిస్తున్నాయి. చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు సమస్యను తీసుకెళ్లినా, చర్యలు కనిపించకపోవడం బాధితుల్లో నిరాశను పెంచుతోంది. చట్టం ఉందా? న్యాయం దొరుకుతుందా? అన్న సందేహాలు గ్రామంలో గట్టిగా వినిపిస్తున్నాయి.

**అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తోందా?**

ప్రభుత్వ భూమిగా గుర్తింపు ఉన్న స్థలంలో ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్న విషయం రెవెన్యూ, పంచాయతీ రాజ్, విజిలెన్స్ శాఖలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒక్కో ప్లాటు అనేక మందికి ఎలా అమ్మారన్నది తేల్చాల్సిన అవసరం ఉంది. ప్రజాసంఘాలు, గ్రామస్తులు సంయుక్త విచారణ కోరుతున్నారు. అధికారులు స్పందించకపోతే ఇలాంటి మోసాలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కఠిన చర్యలే శాశ్వత పరిష్కారమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# కవిత కొత్త పార్టీ

( మొదటి పేజీ తరువాయి )

జలాలను సద్వినియోగం చేసుకోలేదని, లక్షకోట్లు ఖర్చు పెట్టిన నీళ్లు రాలేదని, ఓ కంపెనీ పారిశ్రామికవేత్తలు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పాలనలో భారీగా లబ్ధి పొందారన్నారు. కేంద్రంలోని బీజేపీ తెలంగాణ ప్రయోజనాలకు గండి కొట్టారన్నారు. కేసీఆర్ తెలంగాణ రాకముందు కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేస్తామని చెప్పి, తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ వ్యవస్థను పెంచి పోషించారని విమర్శించారు. కొందరు నేతలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు 4 లక్షలకు 5 లక్షలకు అమ్ముకున్నారన్నారు. కేసీఆర్ పై కక్షతో నన్ను జైల్లో పెట్టారని, నేను ఒంటరిగా ఈడీ, సీబీఐలపై కొట్లాడానని కవిత స్పష్టం చేశారు. పార్టీ అండగా నిలబడకపోవడం నాకు బాధకల్గించిందని వాపోయారు. 8ఏళ్లుగా పార్టీలో నన్ను తీవ్ర ఇబ్బందుల పాలు చేశారని ఆరోపించారు.

కాంగ్రెస్ వచ్చాక పీసీ. ఘోష్ కమిటీకి వ్యతిరేకంగా కేసీఆర్ కు మద్దతుగా కొట్లాడానని, కేసీఆర్ ను విమర్శిస్తే బీఆర్ఎస్ నుంచి ప్రతిఘటన లేదని, కేటీఆర్, హరీష్ రావులను అంటే మాత్రం ఆందోళన చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ 8 పేజీల రాజ్యాంగం ఒక జోక్ అని, నా సస్పెండ్ లో అందులోని ఏ నిబంధనలు పాటించలేదని విమర్శించారు. 20సంవత్సరాలు తెలంగాణ ఉద్యమంలో పడిన కష్టాన్ని మరిచి అన్యాయంగా సస్పెండ్ చేశారన్నారు. హరీష్ రావు లాంటి అవినీతి పరుల పేర్లు చెప్పగానే నన్ను సస్పెండ్ చేశారని, ఎలాంటి నైతికత లేని బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చినందుకు సంతోషంగా ఉందని కవిత తెలిపారు. సస్పెండ్ చేసే ముందు కనీసం నా వివరణ కూడా అడగలేదు అని, నన్ను బహిష్కరించే ముందు రాత్రికి రాత్రే క్రమశిక్షణా కమిటీ పుట్టుకొచ్చింది అన్నారు. జాతీయ పార్టీగా ఎదగాలి అనుకున్న ఒక పార్టీని ఇలా నడపడం కరెక్ట్ కాదు అని కవిత హితవు పలికారు. నాది ఆస్తుల పంచాయతీ అని, ఆత్మగౌరవం పంచాయతీ కాదని కాంగ్రెస్ ఆరోపిస్తుందని, కాని లక్ష్మినరసింహస్వామి దేవుడి మీద, నా ఇద్దరు కొడుకుల మీద ప్రమాణం చేసి చెబుతున్నానని నాది ఆస్తుల పంచాయతీ కాదని, ఆత్మగౌరవ పంచాయతీ అని కన్నీటితో కవిత స్పష్టం చేశారు. 0.3శాతం మాత్రమే బీఆర్ఎస్ లో మహిళలకు ప్రాతినిధ్యం ఉందని విమర్శించారు. రాణి రుద్రమ దేవి గూర్చి మాట్లాడుతున్న పార్టీలు మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదన్నారు. నీళ్లు, విద్య విషయంలో బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేస్తే ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని కవిత తెలిపారు. నేను నిజం పక్షాన, నైతికత పక్షాన ఉన్నానని, బీఆర్ఎస్ లో



వాస్తవాలు కేసీఆర్ కు తెలియకుండా నాపై కక్షగట్టి సస్పెండ్ చేశారన్నారు.

నేను వ్యక్తిగా ఈ సభలో నుంచి బయటకు పోతానని, కాని భవిష్యత్తులో ఓ శక్తిగా తిరుగొస్తానని, తెలంగాణ రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తానని కవిత భావోద్వేగంతో తెలిపారు. 'తెలంగాణ జాగృతి'.. రాజకీయ పార్టీగా మారుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుందని ప్రకటించారు. అయితే భావోద్వేగాల మధ్య రాజీనామా చేయవద్దని తాను సూచిస్తున్నానని భవిష్యత్తు ఎలా ఉండబోతుందో కాలమే నిర్ణయిస్తుందని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. కాని ఇప్పటికే 4నెలలు గడిచిందని, చాల సుదీర్ఘంగా ఆలోచించి రాజీనామా చేశానని, బీఆర్ఎస్ పార్టీతో నాకు ఎలాంటి సంబంధం లేదని నా రాజీనామా ఆమోదించాలని కవిత పునరుద్ఘాటించారు.

# వారసత్వ భూమి ఆక్రమణకు కుట్ర

- కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు యత్నం
- ఎవ్వరూ సహకరించొద్దంటూ హుకుం జారీ
- మీడియా సమావేశంలో న్యాయం చేయాలని వేడుకున్న వృద్ధురాలు




**ఖమ్మం, విశాలభారతి:**

నానమ్మ, తాతయ్యల నుండి వారసత్వంగా వచ్చిన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకునేందుకు మంత్రి అనుచరులని చెప్పుకుంటున్న కొంతమంది బెదిరింపులకు గురిచేస్తున్నారని, కట్టుకుంటున్న ఇంటిని కూల్చేందుకు ప్రయత్నించారని, వారి నుండి తనను కాపాడి న్యాయం చేయాలని వైరా పట్టణంలోని బ్రాహ్మణపల్లికి చెందిన వృద్ధురాలు కిలారు పద్మజ కోరారు. సోమవారం ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తన ఆవేదనను వ్యక్తం చేశారు. బ్రాహ్మణపల్లిలోని సర్వే నెంబర్ 1లో 963 చదరపు గజాలుండగా అందులో వారసత్వంగా, కోర్టు ద్వారా 465 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చిందని తెలిపారు. ఆ స్థలాన్ని నా కూతురు మద్దిపాటి చంద్రలేఖకు పసుపు కుంకుమ కింద బహుమతిగా రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చానని తెలిపారు. 2024, జూలై 25న పణితి సైదులు, వడ్డాణపు రాంబాబు, పోటు మధుసూదన్‌రావు, గాదె రమేష్‌రెడ్డి, వడ్డాణపు శ్రీను, చెరుకూరి కోటేశ్వరరావు, ఏవురు సామ్రాజ్యం, ఆమె అల్లుడు వాసు తదితరులు కలిసి మూకుమ్మడిగా నా కూతురుకిచ్చిన స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్న సమాచారం తెలుసుకున్న తాము వచ్చి అడ్డుకున్నామని, తర్వాత కాంపౌండింగ్ చేసుకుని ఇంటి నిర్మాణం చేపట్టామని తెలిపారు. మళ్లీ 2024 సెప్టెంబర్ 2న పైన పేర్కొన్న వ్యక్తులు తమ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలంటూ తమపై దాడి చేయగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. కొంత పైసలు ఇచ్చి తమను స్థలం నుండి తరివేయాలని చూస్తున్నారని, బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి నుండి కాపాడాలంటూ గ్రీవెన్స్‌డేలో, పోలీస్ కమిషన్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చామని తెలిపారు. బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కోరారు.

## సమ సమాజం కోసం పాటుపడిన

# మహాత్ముడు బసవేశ్వరుడు



- ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలి
- వీర శైవ లింగాయత్ మండల కేలండర్ ఆవిష్కరణ
- సర్పంచ్ రామేశ్వర్, అధ్యక్షుడు వీర్ శెట్టి

**మర్పల్లి, విశాలభారతి:** సమ సమాజ స్థాపన కోసం ఎనలేని కృషిచేసిన మహాత్మ బసవేశ్వర చూపిన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సర్పంచ్ రామేశ్వర్, వీర శైవ లింగాయత్ సంఘ మండల అధ్యక్షుడు వీర్ శెట్టి, గౌరవ అధ్యక్షుడు శివ కుమార్ లు అన్నారు. బసవేశ్వరుని ప్రతి సోమవారం మండల కేంద్రంలోని శ్రీ సంగమేశ్వర దేవాలయ ఆవరణలో మండల వీరసేవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ గ్రామ సర్పంచ్ రామేశ్వర్, ఉప సర్పంచ్ కొప్పుల ప్రభు ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామేశ్వర్ మాట్లాడుతూ కాయమే కైలాసము అని దేవుడు ఎక్కడో లేడు అని మనలోనే దేవుడు ఉన్నాడని సమాజానికి చాటి చెప్పిన మొట్టమొదటి వ్యక్తి మహాత్మ బసవేశ్వర స్వామి అని. సమాజంలోని అసమానతలు రుగ్మతలపై పోరాడి అందరూ సమానమే అని చాటి చెప్పిన ఘనుడు మహాత్మా బసవేశ్వర అని ఆయన పేర్కొన్నారు. గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే కుల వర్ణ లింగ బేధాలు లేవని అందరూ సమానమేనని చాటి చెప్పారని మనమందరం సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని అప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. తెలుగులో క్యాలెండర్ పంచాంగంతో ఉండడంతో ఎంతో సుందరంగా ఉందని ఆయన అన్నారు. మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ సంఘ భవన నిర్మాణం కొరకు స్థలం కొరకు స్పీకర్ ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి గుండ్ల సర్పంచ్ రాచన్న, తుమ్మలపల్లి సర్పంచ్ కర్నే రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ఉపాధ్యక్షుడు మరొకటి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి సిద్ధి రామప్ప, కోశాధికారి వీరిశెట్టి, సహాయ కార్యదర్శి సంగమేశ్వర్, తిరుపతి, చంద్రశేఖర్, సంగమేశ్వర్, నాగలింగం స్వామి, వినోద్ స్వామి, నర్సింలు, రాకేష్, కార్తీక్, ఓంకారం, గ్రామాలనుండి వచ్చిన వీరశైవ లింగాయత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పేటీఎం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

- 96 విద్యార్థి ప్రాజెక్టులతో ప్రతిభా ప్రదర్శన
- తల్లిదండ్రులు, విద్యావేత్తల ప్రశంసలు

**మహబూబాబాద్, విశాలభారతి:** మహబూబాబాద్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో సోమవారం పేరెంట్-టీచర్ మీటింగ్ (పేటీఎం) తో పాటు స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ఎల్‌సీ) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రత్యేక అతిథులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల ప్రతిభను తిలకించారు. స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌లో భాగంగా విద్యార్థులు తమ విద్యా ప్రగతి, అభ్యాస అనుభవాలు, నేర్చుకున్న నైపుణ్యాలు, ఆలోచనా విధానాన్ని స్వయంగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులే ముందుండి తమ అభ్యాస ప్రయాణాన్ని వివరించడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 96 విద్యార్థి ప్రాజెక్టులు ప్రదర్శించబడగా, విజ్ఞానం, సామాజిక శాస్త్రం, గణితం, పర్యావరణం, సాంకేతికత తదితర రంగాలకు సంబంధించిన వినూత్న అంశాలు న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నాయి. ప్రాజెక్టుల రూపకల్పన, స్పష్టమైన వివరణ, ఆత్మవిశ్వాసంతో చేసిన ప్రజెంటేషన్లపై న్యాయనిర్ణేతలు ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హాత్ బానో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాభావం, నాయకత్వ లక్షణాలు మరింత పెంపొందుతాయని తెలిపారు. ఆధునిక విద్యా విధానాలతో పాటు అనుభవాత్మక అభ్యాసానికి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు మురళీధర్, సీనియర్ ఉపాధ్యాయులు ప్రవీన్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఆలోచనా స్థాయి, ప్రజెంటేషన్ నైపుణ్యాలు జిల్లా స్థాయిని మించి ఉన్నాయని వారు ప్రశంసించారు. మహబూబాబాద్ జిల్లాలోనే తొలిసారిగా ఈ స్థాయిలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం ద్వారా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మరో విద్యా మైలురాయిని సాధించిందని విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం అనంతరం తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది సమిష్టి కృషితో బోధనలో ఉన్నత ప్రమాణాలు కొనసాగిస్తూ, మహబూబాబాద్ జిల్లాలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను అగ్రస్థానంలో నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేసింది.



# పంచాయతీనే పేకాట అడ్డాగా మార్చిన నూతన ఉపసర్పంచ్



- యాతాలకుంటలో పేకాట డెన్‌పై పోలీసుల దాడి
- కేసులో ప్రజాప్రతినిధి పేరు నమోదు

**సత్తుపల్లి, విశాలభారతి:**

ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామ శివారులో పేకాట అడ్డాపై పోలీసులు దాడి చేశారు. 04012026 మధ్యాహ్నం సమయంలో కొసరాజు వెంకటేష్‌కు చెందిన సామాయిల్ తోటలో డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు రైడ్ నిర్వహించారు. ఈ దాడిలో కొసరాజు శ్రీనివాసరావు (జలగం నగర్, సత్తుపల్లి) మరియు బత్తుల నాగయ్య (రాజాపురం గ్రామం, అన్నపురెడ్డిపల్లి మండలం)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులను గమనించిన వెంటనే బట్టు మధుసూదనరెడ్డి (యాతాలకుంట), ఇండ్ల శ్రీనివాసరావు (రాజాపురం), బాలి (గుద్దేపూడి గ్రామం, వేంసూరు మండలం), బత్తులు వెంకన్న (అన్నపురెడ్డిపల్లి మండలం) అక్కడి నుంచి పరారయ్యారు. పరారైన వారిలో యాతాలకుంట నూతన ఉపసర్పంచ్ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుల వద్ద నుంచి నగదు మరియు పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకుని, ఈ ఘటనపై FIR No: 10/2026 గా కేసు నమోదు చేశారు. పరారైన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, యాతాలకుంట గ్రామం ఏజెన్సీ ప్రాంతంలో ఉండటంతో సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు గిరిజనులకే కేటాయించాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పక్కనపెట్టి నాన్-ట్రైబల్ వ్యక్తిని ఉపసర్పంచ్‌గా అనుమతించడంపై ఎన్నికల అధికారుల వైఖరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉపసర్పంచ్ హోదా ధీమాతో తన పంచాయతీ పరిధినే పేకాట అడ్డాగా మార్చుకున్నాడన్న ఆరోపణలు గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ ఘటనకు తోడు, ఉపసర్పంచ్ పదవిని రద్దు చేసి గిరిజనులకు కేటాయించాలంటూ కొందరు గ్రామస్తులు డిమాండ్ చేయడం కొసమెరుపుగా మారింది.

# ప్రజావాణికి అధికారులు హాజరు కావాలి

**స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, విశాలభారతి:**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. ఈ కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులే స్వయంగా ప్రజావాణిలో పాల్గొనాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు. 70 వినతులు అందగా, వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలించి, పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న తరహాలోనే జిల్లా ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం ప్రగతిని పర్యవేక్షించేందుకు ఆన్లైన్ విధానాన్ని అవలంభిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్జీదారులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని హితవు పలికారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కాకూడదని, కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజలు తరలివచ్చి ప్రజావాణిలో వినతులు, ఫిర్యాదులు అందిస్తారని, జిల్లా అధికారులు అందుబాటులో ఉంటూ పరిష్కరించేందుకు అనువుగా ఉన్న వాటిని అప్పటికప్పుడే పరిష్కరించాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతోందనే విషయాలను తెలుసుకునేందుకు, శాఖా పరమైన అంశాలను గమనించేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జిల్లా అధికారులు తప్పనిసరిగా ప్రజావాణిలో పాల్గొనాలని, ప్రజలు సమర్పించే అర్జీలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

## ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

**జిల్లాలో తొలి తీర్మానం చేసిన ధన్నూర్ బి గ్రామపంచాయతీ పాలకవర**



**విశాలభారతి, ఆదిలాబాద్:** వలస నివారణకు, పేదరిక నిర్మూలనకు, గ్రామీణ పేదల ఉపాధి కోసం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృతంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, బోథ్ మండల పరిధిలోని ధన్నూర్ బి గ్రామపంచాయతీ సర్పంచ్ ఎల్మా రోహిణివినయ్ రెడ్డి అధ్యక్షతన పాలకవర్గం ఏకవాక్య తీర్మానం చేసింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్మరోహిణివినయ్ రెడ్డి మాట్లాడుతూ పాత పద్ధతిలోనే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90శాతం మరియు 10శాతం కేటాయించాలని, దేశ స్వాతంత్రం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు మీద పథకాన్ని అలాగే కొనసాగించాలని, విబి జీ రాం జీ చట్టంలో అనేక లోపాలు ఉన్నాయని, వాటిని సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష, ఉప సర్పంచ్ కారం సుజాత, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు


## వరినాట్లు వేసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మధ్యాహ్న భోజనం కూడా కార్మిక మహిళలతో కలిసి చేసిన ఎంపీ**




**విశాలభారతి, కాల్వ శ్రీరాంపూర్:** కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ శివారులో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రైతు మహిళలతో కలిసి పొలంలోకి దిగి వరినాట్లు వేశారు. రైతుల కష్టసుఖాలను ప్రత్యక్షంగా అనుభవిస్తూ వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎంపీ చర్యలు గ్రామస్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వరినాట్ల అనంతరం అక్కడే పనిచేస్తున్న మహిళా కార్మికులతో కలిసి ఎంపీ మధ్యాహ్న భోజనం చేశారు. నేలపైనే కూర్చొని సాధారణ భోజనం చేస్తూ రైతు కుటుంబాల జీవన విధానాన్ని దగ్గరగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా రైతులతో మమేకమై సాగునీటి సదుపాయాలు, పంట పెట్టుబడులు, కూలీల కొరత, ఉపాధి సమస్యలపై చర్చించారు. రైతులు చెప్పిన సమస్యలపై స్పందించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రైతుల శ్రమకు గౌరవం ఇవ్వడమే నిజమైన ప్రజాప్రతినిధి ధర్మం. పొలంలో చెమట చిందిస్తేనే రైతు జీవితం అర్థమవుతుంది అని ఎంపీ అన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**దేవరుప్పుల, విశాలభారతి:** పి ఆర్ టి యు టి ఎస్ దేవరుప్పుల మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ అస్మాన్ అమ్మద్, ఎంపీడీవో మేనక పౌడెల్ , మండల విద్యాశాఖ అధికారిని కళావతి గారి చేతుల మీదుగా 2026 సంవత్సరానికి చెందిన నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని,దేవరుప్పుల మండల విద్యాశాఖ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఉపాధ్యాయులుగా ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేయాలని , ప్రభుత్వ పాఠశాలల విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని సూచించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ఉపాధ్యాయులు అందించిన సేవలను స్థానిక ఎంపీడీవో మేనక పౌడెల్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి ఓడపల్లి ప్రవీణ్ కుమార్, రాష్ట్రబాధ్యులు శోభారాణి, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ ,సోమరాజు, అశోక్ ,జిల్లా బాధ్యులు ఏం రాజు మదన్మోహన్ రెడ్డి, మండల అసోసియేట్ ప్రెసిడెంట్ శివ గారి కిరణ్ కుమార్ బాధ్యులు జ్యోతి,సుహాసిని, సునీత, స్వప్న, వెంకన్న, రాజనారాయన, పాండ్య ,ప్రావెంకన్న, శంకర్ ,మాలతీ లత లలిత భాగ్యలక్ష్మి,ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లకు అనుమతులివ్వొద్దని కలెక్టర్‌కు వినతి



**దేవరుప్పుల, విశాలభారతి:** రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేరిట దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇసుకను ఇతర మండలాలకు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తున్న విషయాన్ని తెలుసుకొని ఇసుక ట్రాక్టర్ లను అడ్డుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బైఠాయించి దేవరుప్పుల గ్రామం నుండి ఇసుకను తరలించే టాక్టర్లకు పర్మిషన్ లు ఇవ్వొద్దని ధర్నా నిర్వహించిన దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,వార్డు సభ్యులు,అతని వర్గీయులు,రైతులు. అందులో భాగంగానే ఈ రోజు దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్,అతని వర్గీయులు,వార్డు సభ్యులు,రైతులు కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషను కలిసి దేవరుప్పుల గ్రామ వాగు నుండి ఇతర మండలాలకు ఇసుకను తరలిసున్న ఇసుక ట్రాక్టర్ లకు అనుమతులు ఇవ్వొద్దని వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య,తోటకూరి రమేష్,గోడిశాల శ్రీను,పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల ప్రకాష్,పెద్ది వర్గం నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ మరింత సక్రమంగా జరగాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మకంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ
- కేసుల దర్యాప్తును నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, వేగంగా నిర్వహించాలి




**విశాలభారతి, ఆదిలాబాద్:**

రికార్డుల నిర్వహణను సక్రమంగా జరగాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశించారు. ఈరోజు బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, బజారత్నూర్ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రతతో ఉంచుకోవాలని పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. విపిఓ విధానాన్ని అమలు చేస్తూ, గ్రామాలను సందర్శిస్తూ సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా యువత ప్రజలకు గంజాయి పట్ల అవగాహన కల్పించాలని, గంజాయి రహిత ఆదిలాబాద్ జిల్లాకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. గుడుంబా, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు భద్రతా మాసం కొనసాగుతున్న వేళ ప్రజలకు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న తీరును తెలియజేసి, సీట్ బెల్టు, హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు. కేసుల దర్యాప్తును నాణ్యత ప్రమాణాలతో కొనసాగిస్తూ బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. దర్యాప్తు వేగవంతం చేసినప్పుడు తగు జాగ్రత్తలను పాటించాలని నిందితులకు శిక్షలు పడేవిధంగా దర్యాప్తును కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ సీఐ డి గురు స్వామి, ఎస్సై సంజయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనను అస్యహించుకుంటున్నారు

- కమీషన్లు కుల్చుడు ఎమ్మెల్యేకు కాంగ్రెస్ శ్రేణుల దినచర్యగా మారింది
- బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఎగరవేయాడమే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్.




**విశాలభారతి, గోదావరిఖని:**

మన ఎజెండా.మన లక్ష్యం రామగుండం కార్పోరేషన్ మేయర్ పీఠం.అని రామగుండం నియోజకవర్గ గులాబీ సైనికులంతా బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం గోదావరిఖని పట్టణం అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో రామగుండం నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర "బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. అబద్దాలు మోస పూరిత హామిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ని ప్రజలంతా అస్యహించుకుంటున్నారని అన్నారు. రామగుండం నియోజకవర్గం లో గత రెండు సంవత్సరాలుగా కుల్చివేతలు కమీషన్లు ఎమ్మెల్యే కు కాంగ్రెస్ పార్టీ నేతలకు దిన్యచర్యగా మారిందన్నారు. ప్రశ్నీస్తే కేసులు పెట్టడూ వారికి పరిపాటిగా మారిందన్నారు. రామగుండం కార్పోరేషన్ ప్రజలంతా కాంగ్రెస్ మోసాపూరిత పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారులు దుకణాలు కుల్చి వారిని రోడ్డుపారేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందన్నారు. రెండేళ్లలో కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. రామగుండం నగర పాలక సంస్థలో ఎన్నికల్లో గులాబీ జెండా ఎగిరేసేందుకు సిద్ధంకావాలన్నారు. రోజుకో డివిజన్ చొప్పున బస్తీ బాట ద్వారా ఇంటింటికీ వెళ్లి ప్రజలను జాగృతం చేయనున్నమని తెలిపారు. రెండేళ్లలో రామగుం డం కార్పొరేషన్లో జరుగుతున్న కూల్చివేతలు, విధ్వంసాలపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతే ఎజెండాగా బీఆర్ఎస్ శ్రేణులు కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రచార హస్త్రంగా మార్చుకోవాలన్నారు. అర్ధరాత్రి కూల్చివేతలు, విధ్వంసాలతో ప్రజల ఆస్తులకు రక్షణ, భద్రత లేకుండా పోయిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో కార్పొరేష న్లో జరిగిన అభివృద్ధి, గడప గడపకు సంక్షేమ పథ కాలు, కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్, సిమ్స్ కళాశాల అభి వృద్ధి, ప్రతి డివిజన్కు మెరుగైన రోడ్లు తదితర వాటిని ప్రజల్లోకి తీసుకువేళ్లాలన్నారు. రామగుండం ఎమ్మెల్యే గా తాము ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేశామని దశాబ్దాల కళ మెడికల్ కళాశాలను గోదావరిఖని తీసుకువచ్చిన తమది బీ.ఆర్.ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. సోషల్ మీడియా లో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు మరింత యాక్టివ్ గా ఉండాలని బీ.ఆర్.ఎస్ పార్టీని మన నాయకులు కేసీఆర్ కేటీఆర్ ని కించపరిచే విధంగా మాట్లాడిన విడియో లు పెట్టినా వెంటనే స్పందించి తిప్పికోట్టాలని సూచించారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి గెలుపే లక్ష్యంగా మనమందరం పని చేయాలన్నారు. అనంతరం ఇటివల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపోందిన ప్రజాప్రతినిధులను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చెందర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి కౌశిక హరి మిర్యాల రాజి రెడ్డి పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి నడిపెల్లి మురళీధర్ రావు గోపు అయిలయ్య యాదవ్ మాజీ జడ్పీటీసి అముల నారాయణ మాజీ కార్పోరేటర్లు పాముకుంట్ల భాస్కర్ బోడ్డు రవీందర్ కల్వచర్ల కృష్ణ వేణీ బాదే అంజలి మందల కిషన్ రెడ్డి కుమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యలక్ష్మి కమిటీ సమావేశం

**దేవరప్పుల, విశాలభారతి:** మండలం సింగరాజు పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నూతన సర్పంచి కొండ ఊర్మిల మల్లారెడ్డి గారిని మరియు గ్రామ వార్డు మెంబర్లను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ మహిళలకు బాలింత లు చిన్నారులకు అందించాల్సిన పోషక ఆహారం ఆరోగ్య సేవలు ప్రభుత్వ పథకాల అమలు విధానం వంటి అంశాలపై అంగన్వాడి కార్యకర్తలు తమ బాధ్యతలను వివరించారు. అలాగే గ్రామంలో మహిళలు పిల్లలు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని, నూతన సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యలక్ష్మి కమిటీ సభ్యులు అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, హరిజన కాలనీ ప్రధానోపాధ్యాయులు, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఆశలు, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు బాలింతలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.



## ట్రాఫిక్ రూల్స్‌పై విద్యార్థులకు అవగాహన

- ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రమాదాలు దూరం
- ప్రతి ప్రయాణం సురక్షితం రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు



**విశాలభారతి, గోదావరిఖని:** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక అశోక్ నగర్ లో జిల్లా పరిషత్ పాఠశాలలో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, రోడ్డు భద్రత, సేఫ్టీ చర్యలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ట్రిపుల్ డ్రైవింగ్ చట్ట రీత్యా నేరం అని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరి వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై స్పష్టంగా అవగాహన కల్పించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు తెలిపారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నిబంధనలను తెలుసుకుని, వాటిని తమ కుటుంబ సభ్యులకు కూడా తెలియజేసి రోడ్డు భద్రతకు తోడ్పడాలని ఆయన కోరారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టం తగ్గించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ట్రాఫిక్ సీఐ రాజేశ్వరరావు సూచించారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లతోనే ప్రతి ఒక్కరూ తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఎస్ ఐ హరి శేఖర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్త తప్పనిసరి

- పట్టణంలో సైబర్ నేరాలపై అవగాహన ర్యాలీ నిర్వహణ
- పాల్గొన్న పాఠశాల విద్యార్థిని విద్యార్థులు
- డిస్ట్రిక్ట్ డి ఫోర్ సి ఇంచార్జ్ సురేందర్




**విశాలభారతి, ఆదిలాబాద్:** D4C ఆదిలాబాద్ ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" భాగంగా ఈరోజు ఆదిలాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు తో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా నుండి తిరిగి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అదిలాబాద్ వరకు విద్యార్థులతో సైబర్ నేరాల అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బి సురేందర్ ఏఎస్ఐ మరియు సైబర్ సెక్యూరిటీ కోఆర్డినేషన్ సెంటర్ అదిలాబాద్ సిబ్బంది వై సంతోష్ బి ఏసుదాస్ కె సాయి శివ అబ్దుల్ ఆహాద్ లో పాల్గొని ఫ్రాడ్ ఫుల్ స్టాప్ ఐదవ వారం మేరా లాగిన్, మేరా రూల్ లో భాగంగా OTP ఫ్రాడ్, KYC అప్డేట్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్స్, అవగాహన కల్పించడం జరిగినది.

## జిల్లా జడ్జీ, సీపీలను కలిసిన కలెక్టర్



**నిజామాబాద్, విశాలభారతి:** నిజామాబాద్ జిల్లా పాలనాధికారిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఇలా త్రిపాఠి సోమవారం జిల్లా న్యాయమూర్తి జీ.వీ.ఎన్.భరతలక్ష్మిని, పోలీస్ కమిషనర్ సాయి చైతన్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా న్యాయస్థానాల సముదాయ భవనంలోని జిల్లా జడ్జి ఛాంబర్లో ఆమెకు పూల మొక్కను అందించారు. జిల్లా స్థితిగతులపై, న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై వారు కొద్ది సేపు చర్చించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీ.పీని కలిసి పూల బొకే అందించారు.

## ఆర్‌ఓబీ అలైన్మెంటు పరిశీలించిన ఎంపీ గడ్డ వంశీకృష్ణ



**విశాలాభారతి, ఓదెలా:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలోని రైల్వే గేటు మీద ఆర్ఓబీ నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు ఎంత మేరకు వచ్చాయనే దానిపై ఎంపీ వంశీకృష్ణ రైల్వే అధికారులతో సమావేశమైనారు. అనంతరం స్థల పరిశీలన, ఆర్ఓబీ అలైన్మెంటు పరిశీలించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ను ఓదెల ఆర్ఓబీ గురించి వివరిచడం జరిగింది అని దానికి అశ్విణి వైష్ణవ్ అనుకూలంగా స్పందించారు, రైల్వే తరుపున రీసెర్చ్ కోసం పంపడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అలాగే ఎంపీగా తనను కూడా ఆగ్రౌండ్ ఇన్స్పెక్షన్లో కూడా పాల్గొనవచ్చన్నారు. దాంట్లో బాగంగా సోమవారం రైల్వే అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అదే విధంగా అధికారులు తయారు చేసిన ఆర్ఓబీ అలైన్మెంటును ఎంపీ పరిశీలించారు.ఆర్ఓబీ నిర్మాణం వల్ల సామన్య ప్రజలకు నష్టం లేకుండా, రీహాబిటేషన్ తక్కువ ఉండేలా అలైన్మెంటు తయారయ్యేలా చూడాలన్నారు. ప్రజల ఇబ్బందులు తీర్చేలా ఆర్ఓబీని తొందరగా పూర్తి చేయలాన్నారు. ఇప్పటికే ఎల్సీ 39 కునారం ఆర్ఓబీ, ఎల్సీ 49 కుందనపల్లి, ఎల్సీ 48 చీకురాయి ఎస్టిమేషన్ తయారవుతుంది. అలాగే గౌరెడ్డిపేట వద్ద వంద శాతం ఫండింగ్ శాంక్షన్ అయింది.అలాగే ఎల్సీ 46 పెద్దంపేట, ఎల్సీ 52 లు ఎస్టిమేషన్ జరుగుతంది. ఎల్సీ 44 అందుగులపల్లి ఎస్టిమేషన్ అవుతుందని ఎంపీ పేర్కొన్నారు. పరిశీలించిన ఎంపీ రైల్వే అధికారులు ప్రసాద్, సుశాంత్లకు ఆర్ఓబీ నిర్మాణం తొందరగా జరిగేలా చూడాలని సూచించారు. అలాగే ఓదెల రైల్వే స్టేషన్లో ఎంపీ ప్రయాణికులతో మాట్లాడారు వారంతా రైల్వేస్టేషన్లో ఉన్న సమస్యలను ఎంపీ దృష్టికి తెచ్చారు. తాగునీరు, టాయిలెట్స్ లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నట్లు ఎంపీ దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో స్టేషన్లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం అయ్యేలా చేస్తానన్నారు.

## ఘనంగా లూనావత్ రాకేష్ జన్మదిన వేడుకలు



**కురవి విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో యువ నాయకుడు, బంచరాయి తండ గ్రామానికి చెందిన లూనావత్ రాకేష్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జర్నలిస్టుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వినాయక ఫోటో స్టూడియోలో ఈ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా రాకేష్‌కు సాల్వ కప్పి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, యువతలో సేవాభావం కలిగిన రాకేష్ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా దాడుల నియంత్రణ కమిటీ జిల్లా కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్, జర్నలిస్టు నాయకులు బోయిని నరేందర్, గండమాల రోశయ్య, కొల్లూరి గణేష్ పాల్గొని రాకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిరియాల శ్రీనివాస్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, చింటు తదితరులు హాజరై ఆశీస్సులు అందజేశారు.

# త్వరలో మావోయిస్టు రహిత తెలంగాణ

- మావోయిస్టులను లక్ష్యంగా డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు
- సాయుధ పోరాటం ఇక ప్రయోజనం లేనిదిగా మారిందన్నారు
- పోరాటం చేయలేని స్థితి ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు
- అనవసరంగా ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని సూచించారు
- లొంగిపోతే పునరావాసం, ఆర్థిక భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు
- మొత్తం 17 మంది మాత్రమే ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దండకారణ్య ప్రాంతంలో ఇంకా మిగిలి ఉన్న తెలంగాణ మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని డీజీపీ శివధర్ రెడ్డి మరోసారి కీలక పిలుపునిచ్చారు. అడవుల్లో కొనసాగుతున్న సాయుధ పోరాటం ఇక ప్రయోజనం లేనిదిగా మారిందని, ప్రస్తుత పరిస్థితుల్లో పోరాటం చేయలేని స్థితి ఏర్పడిందని ఆయన స్పష్టం చేశారు. అనవసరంగా ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని, లొంగిపోతే ప్రభుత్వం తరఫున పునరావాసం, ఆర్థిక భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టు ఉద్యమం తీవ్రంగా బలహీనపడిందనేందుకు గణాంకాలే సాక్ష్యమని డీజీపీ తెలిపారు. ఒకప్పుడు పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మందికి పైగా సభ్యులు ఉండేవారని, కానీ ప్రస్తుతం వారి సంఖ్య కేవలం 66కు మాత్రమే పరిమితమైందన్నారు. ఈ సంఖ్యను బట్టి చూస్తే సాయుధ విభాగం పూర్తిగా క్షీణించినట్టు స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. తాజా లొంగుబాట్లతో తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన ఒకరు మాత్రమే మిగిలి ఉన్నారని వెల్లడించారు. సీఎం పిలుపుతో పలువురు మావోయిస్టులు ఇప్పటికే ప్రధాన స్రవంతిలోకి వస్తున్నారని డీజీపీ గుర్తు చేశారు. లొంగిపోయే వారి స్థాయి ఆధారంగా ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. డివిజన్ కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు, ఏరియా కమిటీ సభ్యులకు రూ.4 లక్షలు, ఇతర సభ్యులకు రూ.1 లక్ష చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇది కేవలం రివార్డు మాత్రమే కాకుండా, వారికి కొత్త జీవితం ప్రారంభించేందుకు ప్రభుత్వం అందించే సహాయంలో భాగమని వివరించారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన వారు మొత్తం 17 మంది మాత్రమే ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వీరిలో కేంద్ర కమిటీలో నలుగురు, రాష్ట్ర కమిటీలో ఐదుగురు, డివిజన్ కమిటీలో ఆరుగురు ఉండగా, మిగతా ఇద్దరు అండర్‌గ్రౌండ్‌లో ఉన్నారని చెప్పారు. ఈ 17 మందిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారని పేర్కొన్నారు. వీరిపై మొత్తం రూ.2.25 కోట్ల రివార్డు ఉందని వెల్లడించారు. ఈ అందరూ లొంగిపోతే తెలంగాణ పూర్తిగా మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన లొంగుబాట్లు ఈ దిశగా కీలక మలుపుగా మారాయని అధికారులు భావిస్తున్నారు. డీజీపీ ఎదుట మావోయిస్టు అగ్రనేత బర్సె దేవా లొంగిపోవడం సంచలనంగా మారింది. ఆయనతో పాటు తెలంగాణకు చెందిన కీలక నేత కంకణాల రాజిరెడ్డి కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరి బృందానికి చెందిన మరో 48 మంది కూడా ప్రధాన స్రవంతిలోకి రావడం గమనార్హం. ఒకప్పుడు 41 మంది కేంద్ర కమిటీ సభ్యులతో బలంగా ఉన్న మావోయిస్టు పార్టీ, తాజా పరిణామాలతో కేవలం నలుగురు కేంద్ర కమిటీ సభ్యులకే పరిమితమైందని డీజీపీ తెలిపారు. ఆపరేషన్ 'కగార్' గడువు పూర్తయ్యేలోపే తెలంగాణను మావోయిస్టు రహిత రాష్ట్రంగా ప్రకటించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

కోరుట్ల నుంచి ప్రస్తుత మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అజ్ఞాతంలోకి వెళ్లడానికి మూడేళ్ల ముందే అంటే.. 1982లో కోరుట్లకు చెందిన బెజ్జారపు కిషన్, మహ్మద్ నిజాముద్దీన్ నక్సల్స్‌లో చేరి దళాల్లో వివిధ హోదాల్లో ఉన్నట్టు ప్రచారం జరిగింది. ప్రస్తుతం పోలీసులు ప్రకటించిన లిస్టులో ఈ ఇద్దరి వివరాలు లేవు. కోరుట్ల నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన ముక్కా వెంకటేశం డీసీఎం స్థాయిలో 1998లో యాదగిరిగుట్ట వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయాడు. పసుల రాంరెడ్డి తెలంగాణ పశ్చిమ డివిజన్ దళానికి డీసీఎంగా పనిచేస్తూ సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట వద్ద 2000 సంవత్సరంలో జరిగిన మద్దిమల్ల ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు. ఈ లెక్కన కోరుట్ల నుంచి నక్సల్స్‌లోకి వెళ్లిన బెజ్జారపు కిషన్, నిజాముద్దీన్, తిప్పిరి తిరుపతి, ముక్కా వెంకటేశం, పసుల రాంరెడ్డిల్లో ఇద్దరు ఎన్‌కౌంటర్లలో మృతి చెందగా.. మరో ఇద్దరు జాడ లేకుండా పోయారు. ఏడాది క్రితం వరకు తెలంగాణ నుంచి 55 మంది వరకు మావోయిస్టుల్లో ఉన్నారని పోలీసు రికార్డులు చెబుతుండగా, ప్రస్తుతం 17 మంది మాత్రమే ఉన్నారని..వారి పేర్లు ప్రకటించడం గమనార్హం. దీంతో ఇప్పటి వరకు 'మావో'ల్లోనే మావారు ఉన్నారని అనుకొని వారి కోసం ఆశగా ఎదురుచూస్తున్న కుటుంబాలు ఒక్కసారిగా ఆందోళనకు గురవుతున్నాయి. పౌరహక్కుల సంఘాలు, ఇతర మార్గాల ద్వారా మావోయిస్టు ప్రతినిధులకు సమాచారం పంపినా ఫలితం దక్కలేదు. ఆచూకీ లేకుండా పోయిన వారు ఉద్యమంలో ఉన్నారా? జైళ్లలో ఉన్నారా ? లేకుంటే చనిపోయారా? అన్న విషయంలో మావోయిస్టులు స్పష్టత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

## ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే సమర్పించండి

**జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ**



**విశాలభారతి, గోదావరిఖని:** ముసాయిదా ఓటరు జాబితా కు సంబందించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా సమర్పించాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ఎఫ్ ఎ సి జె. అరుణ శ్రీ కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సోమవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తేదీ 01.10.2025 నాటికి ఓటరుగా నమోదు అయిన వారిని ఎపిక ఐడి లో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్ ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్ సైట్ https://tsec.gov.in/voterportal.do లో ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శించడం జరుగుతున్నదని అన్నారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబందించి ఈ నెల 9 వరకు స్వీకరించిన అభ్యంతరాలను పరిష్కరించి 10 వ తేదీన తుది జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు . ఒక్కో పోలింగ్ బూత్ కు 800 ఓట్లు ప్రాతిపదికగా ఇంటి నుండి 2 కిలో మీటర్ల దూరం లోపు ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మరణించిన ఓటర్లు , రెండు చోట్ల నమోదు కాబడిన ఓటర్లు , శాశ్వతంగా వలస పోయిన ఓటర్ల వివరాలు లిఖిత పూర్వకంగా అందజేస్తే సవరణ నిమిత్తం ఎం ఆర్ ఓ కార్యాలయం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి శ్రీహరి , టి పి ఎస్ నవీన్ , ఆర్ ఓ ఆంజనేయులు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**విశాలభారతి, ఆదిలాబాద్:** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026లో భాగంగా సోమవారం రవాణా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కూడలిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ హీలియం బెలూన్‌ను గాలిలోకి ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రమాదరహిత ప్రయాణాలు అందించాలనే లక్ష్యంతో రహదారి భద్రతపై వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత అనేది ఒక్క ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు అప్పగించకూడదని, ఇది చట్టరీత్యా నేరమే కాకుండా ప్రమాదాలకు ప్రధాన కారణమవుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లను గుర్తించి అక్కడ స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారుల భద్రత కోసమే నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, సీఐ సునీల్, ఇన్‌స్పెక్టర్లు హరీంద్ర కుమార్, ప్రదీప్, రవాణా, పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో జప్తు చేసిన ఇసుక వేలం

దేవరుప్పుల, విశాలభారతి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అనుమతి సమయం కంటే ముందే అక్రమంగా రవాణా చేస్తుండగా, దేవరుప్పుల పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న నాలుగు టాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన సి ఆర్ నెం, 244/2025, 273/2025, 227/2025, 258/2025, నంబర్లతో కేసులు నమోదు చేశారు. సీజు చేసిన ట్రాక్టర్లలోని మొత్తం ఇసుకను దేవరుప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రపరిచినట్లు అధికారులు తెలిపారు. జప్తు చేసిన ఇసుకను వేలం వేస్తున్నట్లు దేవరుప్పుల మండల తహసిల్దార్ అశ్వక్ అహ్మద్ ప్రకటించారు. ఈ వేలం జనవరి 6, 2026 ఉదయం 11 గంటలకు దేవరుప్పుల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూపాయలు 2000 డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, అధిక ధర పాడిన వ్యక్తికి ఇసుక అప్పగించనున్నట్లు వెల్లడించారు. వేలం ముగిసిన తర్వాత 24 గంటల లోపు వేలం మొత్తాన్ని పూర్తిగా, చెల్లించాల్సి ఉంటుందని, ఆ తర్వాత రిలీజ్ ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. నిర్దేశిత గడువులోపు వేలం మొత్తాన్ని చెల్లించని పక్షంలో డిపాజిట్ మొత్తం జప్తు చేసి మళ్లీ వేలం నిర్వహిస్తామని, అధికారులు స్పష్టం చేశారు. అవసరమైతే ఎటువంటి కారణం తెలుపకుండానే వేలాన్ని వాయిదా వేసే అధికారం సంబంధిత అధికారికి ఉంటుందని తెలిపారు.

## 11 ఇంక్లైన్ మైన్‌లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**కార్మికుల పనితీరు, భద్రత,**

**బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యక్షంగా అవగాహన**



**విశాలభారతి, గోదావరిఖని:** రామగుండం గోదావరిఖనిలోని 11 ఇంక్లైన్ మైన్‌ను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా మైన్ లోపలికి వెళ్లిన ఎంపీ కార్మికులు ప్రత్యక్షంగా నిర్వహిస్తున్న పనిని పరిశీలిస్తూ అక్కడ జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను దగ్గరుండి చూశారు. ఈ సందర్శనలో స్థానిక జీఎం లలిత్ కుమార్, సీనియర్ నాయకులు మల్లికార్జున్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రఘునాథ తదితరులు ఎంపీ తో కలిసి పాల్గొన్నారు. మైన్ లోపల దాదాపు ఆరు కిలోమీటర్ల మేర నడిచిన ఎంపీ , ప్రతి అంశంపై జీఎం ద్వారా సమగ్ర వివరాలు సేకరించారు.ప్రత్యేకంగా కార్మికుల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, సేఫ్టీ పరికరాలు, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టే చర్యలపై ప్రశ్నించి తెలుసుకున్నారు. అలాగే కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య భద్రత, పని పరిస్థితులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ బొగ్గు గనుల్లో పని చేసే కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది. వారి భద్రత, సంక్షేమం, అవసరమైన అన్ని సదుపాయాలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటాం అని స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎంపీ భరోసా ఇచ్చారు.

## ఆపరేషన్ విభాగం ఫిట్‌నెస్ రన్ నిర్వహణ



**విశాలభారతి, ఎన్టిపిసి:** ఎన్ టిపిసి రామగుండం ఆపరేషన్ విభాగంలో ఆర్ ఎస్ టి పి ఎస జనవరి 04, 2026 న పి టి ఎస్ ఎన్ టి పి సి రామగుండంలో ఉద్యోగులు మరియు పట్టణ నివాసితుల ఉత్సాహంతో ఫిట్‌నెస్ రన్‌ను నిర్వహించింది. ఉద్యోగులు మరియు వారి కుటుంబాలలో ఆరోగ్యకరమైన జీవనం గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా ఫిట్ ఇంజనీర్లు, సేఫ్ ఆపరేషన్లు, బలమైన కుటుంబాలు అనే నినాదంతో జరిగింది.ఈ కార్యక్రమం లో స్పందన క్లబ్ ప్రాంగణం నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం & తెలంగాణ) సి. కె. సమంత, డి ఎం ఎస్ అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత సమక్షంలో ఫిట్‌నెస్ రన్‌ను ప్రారంభించారు. పొగమంచు వాతావరణం ఉన్నప్పటికీ, ఆర్ టి కుటుంబానికి చెందిన 300 మందికి పైగా సభ్యులు ఫిట్‌నెస్ మరియు శ్రేయస్సు పట్ల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తూ 5 కిలోమీటర్ల పరుగులో చురుకుగా పాల్గొన్నారు. శ్రీ సమంత ఈ చొరవను అభినందించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి క్రమానుగతంగా ఇటువంటి కార్యకలాపాలను నిర్వహించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జనరల్ మేనేజర ముకుల్ రాయ్; రామగుండం జనరల్ మేనేజర్ మనీష్ అగర్వాల్ హాజరయ్యారు డాక్టర్ ఐ. ఆర్. లహరి, సిఎంఓ; ఆర్ అండ్ టి ప్లాంట్ సీనియర్ అధికారులు, సీనియర్ డిఎంఎస్ సభ్యులు మరియు యూనియన్ మరియు ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ప్రతినిధులు.రామగుండం ఆపరేషన్ విభాగం హెచ్ఓడి ఎం. కె. ఝా సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు పాల్గొన్న వారందరికీ మరియు సహాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాగోబా జాతరకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ రాజార్షి షా**



**విశాలభారతి, ఆదిలాబాద్ జిల్లా:**

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లోని చారిత్రక నాగోబా దేవాలయంలో ఈ నెల 18 నుంచి 25 వరకు నిర్వహించనున్న నాగోబా జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు. సోమవారం నాగోబా దేవాలయాన్ని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్ లు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా జాతర, దర్బార్ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ నెల 18 నుంచి 25 వరకు నాగోబా జాతర నిర్వహించనున్న నేపథ్యంలో, సోమవారం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేసి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది భక్తులు నాగోబా జాతరకు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని తెలిపారు. గతంలో మంజూరైన తాత్కాలిక, శాశ్వత నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైనట్లు చెప్పారు. జాతర ప్రారంభానికి ముందే అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నాగోబా జాతరలో శాశ్వతంగా ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. తాత్కాలికంగా భక్తులకు అవసరమైన ఏర్పాట్లు, అలాగే శాశ్వత నిర్మాణ పనుల కోసం విడుదలైన నిధులను సకాలంలో, లక్ష్యాలకు అనుగుణంగా వినియోగించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. నాగోబా జాతర ఏర్పాట్లు, భక్తుల మౌలిక సదుపాయాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్ రావు, సభ్యులు దేవురావు, వెంకట్ రావు, తుకారాం, సర్పంచ్ మెస్రం శేకు, పూజారి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'అందరివాడు'కు ఆత్మీయ సన్మానం

- ఆర్యవైశ్య మహాసభ వేదికగా సేవా సంకల్పం
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తికి సత్కారం



**ఖమ్మం, విశాలభారతి:**

ఖమ్మం గుట్టల బజార్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గ సమావేశం, అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి ఆర్యవైశ్య సమాజానికి చెందిన నాయకులు, ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి రావడంతో సభకు విశేష ప్రాధాన్యత లభించింది. ఐక్యతే బలమనే భావన సమావేశమంతా ప్రతిధ్వనించింది. సమావేశంలో ఇటీవల ఎన్నికైన గ్రామపంచాయతీ ఆర్యవైశ్య చైర్మన్లు, వార్డు సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్, జూబ్లీ క్లబ్, వివిధ దేవాలయాల పాలక వర్గాలకు ఎన్నికైన ఆర్యవైశ్య ప్రతినిధులను వేదికపై ఘనంగా సత్కరించారు. బాధ్యతలు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రయోజనాలకంటే సమాజ హితానికే ప్రాధాన్యం ఇవ్వాలని, సమిష్టి కృషితోనే ఆర్యవైశ్య సమాజానికి గౌరవం పెరుగుతుందని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్ | హెచ్2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తిను ఆహ్వానించి, 'అందరివాడు' గా గుర్తింపు పొందిన ఆయనను సభ వేదికపై ఆత్మీయంగా ఘన సన్మానం చేశారు. నిష్పక్షపాత జర్నలిజంతో ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి స్వరంగా నిలుస్తున్న ఆయన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. బాధ్యతాయుతమైన మీడియా ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ భవిష్యత్ కార్యాచరణపై కీలక చర్చలు జరిపారు. సేవా కార్యక్రమాల విస్తరణ, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వామ్యం చేయడం, సాంస్కృతిక విలువల పరిరక్షణ, దేవాలయాల అభివృద్ధి వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటూ సమాజ శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగాలని తీర్మానించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, మహిళా విభాగం నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ బడుల బలోపేతమే టీఎస్యూటిఎఫ్ లక్ష్యం

**టీఎస్ యుటిఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ**

**మర్పల్లి, విశాలభారతి:** ప్రభుత్వ బడులను బలోపేతం చేసి విద్యార్థులను విద్యావంతులుగా తీర్చి దిద్దడమేటీఎస్ యుటిఎఫ్ లక్ష్యం టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కే రమేష్, ప్రధాన జనరల్ సెక్రెటరీ రవి లు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం టీఎస్ యుటిఎఫ్ మర్పల్లి మండల శాఖ 2026 సంవత్సర క్యాలెండర్,డైరీని ఇంచార్జీ ఎంపీడీవో శ్రీనివాస్మీ చేతుల మీదుగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చెల్లించవలసిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడులు బలోపేతం కావాలంటే తరగతికి తగ్గ విద్యను విద్యార్థులకు అందివ్వాలని అప్పుడే ప్రభుత్వ బడులపై పిల్లల తల్లి దండ్రులకు నమ్మకం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ను మర్పల్లి మండల శాఖ అధ్యక్షుడు రమేష్ శాలువాతో సన్మానించి డైరీని అందించారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యక్షురాలు ప్రభావతి, సంఘ సీనియర్ ఉపాధ్యాయులు,సంఘ సభ్యులు, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, విశాలభారతి:** జిల్లాలో ప్రస్తుతం 12,682 మెట్రిక్ టన్నుల యూరియా లభ్యత ఉందని, ఎటువంటి కొరత లేదని జిల్లా కలెక్టర అనుదీప్ దురిశెట్టి తెలిపారు. అన్ని మండలాల్లో రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకు రావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 12 వేల 682 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు యూరియా కేంద్రాల వద్ద టెంట్ , కుర్చీలు,త్రాగునీరు అన్ని మౌలిక సదుపాయాల కల్పనచేసినట్లు, రైతులు టోకెన్లు పొంది, వాటి ప్రకారం నిశ్చింతగా యూరియా తీసుకొని వెళుతున్నట్లు కలెక్టర్ అన్నారు సోమవారం జిల్లా వ్యాప్తంగా 185 కేంద్రాల్లో యూరియా పంపిణీ జరిగినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని అన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని, యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, కావాల్సిన యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని తెలిపారు ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు.

## కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**



**ఖమ్మం, విశాలభారతి:** జనవరి 07 బుధవారం నాడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంలో పర్యటించనున్నారని ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులను సన్మాన కార్యక్రమం బుధవారం నాడు ఉదయం 10 గంటలకు ఖమ్మం తెలంగాణ భవన్‌లో నిర్వహించబడనుంది అని అన్నారు ఈ సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు.

## సారపాకలో పట్టుబడ్డ 20 కేజీల గంజాయి

- అతివేగంతో బైక్ నడుపుతూ కిందపడడంతో వెలుగులోకి
- గంజాయి తలించే వ్యక్తులను పట్టుకున్న పోలీసులు



**భద్రాద్రి కొత్తగూడెం, విశాలభారతి:** భద్రాచలం నుండి ద్విచక్ర వాహనంపై గంజాయి తరలించే క్రమంలో అతివేగంగా నడపడం వల్ల ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురికావడంతో గాయాలపాలయ్యారు.స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో.గంజాయి బయటపడింది మూడు బ్యాగుల్లో 18 కేజీల గంజాయి మరియు విడిగా రెండు కేజీలు తరలిస్తుండగా ఘటన చోటుచేసుకుంది.సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు ఇద్దరు వ్యక్తుల్లో ఒకరు పరారీలో ఉండగా మరో వ్యక్తిని అదుపులో తీసుకున్న పోలీస్ అధికారులు.పారిపోయిన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ



**సికింద్రాబాద్, విశాలభారతి:** పార్సిగుట్ట అశోక్ నగర్ లో రాంబాబు నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ తో పాటు రాష్ట్ర బీజేపి కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రామ్ చందర్రావును కలిసిన బిజెపి సర్పంచ్ నాయకులు



**కోహిర్, విశాలభారతి:** జనంలో రోజురోజుకి భారతీయ జనతా పార్టీపై విశ్వేషణీత పెరుగుతుందని దీనికి నిదర్శనం పైడి గుమ్మల్లో బిజెపి పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గా గెలుపొందడమే నిదర్శనమని సంగారెడ్డి జిల్లా కోహిర్ మండల్ పైడిగుమ్మల్ గ్రామ సర్పంచ్ కొత్తూరు శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోహి ర్ మండల అధ్యక్షుడు వైద్యనాథ్, పైడిగుమ్మల్ గ్రామ అధ్యక్షుడు ఉన్ని శ్రీనివాస్, బిజెపి నాయకులు చెంగోల్ రమేష్, సతీష్, అశోక్, కృష్ణ, ప్రభు, చంద్రారెడ్డి, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్, సీపీలను కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

**పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు**



**ఖమ్మం, విశాలభారతి:** నూతన సంవత్సరం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అదనపు కలెక్టర్ పి . శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు డిసిపి (అడ్మిన్) బి . రామానుజమ్ లను యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్టులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేరువేరుగా పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పరి పాలన వ్యవహారాలు, శాంతి భద్రతలు, ఇటీవల జిల్లాలో ప్రశాంతంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ తీరు పై అభినందనలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు, జర్నలిస్టులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే . రామనారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి మైస పాపారావు, ఖమ్మం నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, నంచర్ల జనార్ధన చారి, జిల్లా నాయకులు తాళ్లూరి మురళీకృష్ణ, సత్యనారాయణ, ఏగినాటి మాధవరావు, ఏలూరీ వేణుగోపాల్ రావు, గోసుల నాగేశ్వరరావు, గోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడి షీటర్‌కు రిమాండ్




**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్రనగర్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఖ్ చావనికి చెందిన రౌడీ షీటర్ సర్దార్ రవీందర్ సింగ్ (43) అను వ్యక్తి 21.03.2025 నాడు ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ కం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, రాజేంద్రనగర్ జోన్, సైబరాబాద్ సి ఎహ్ శ్రీనివాస్ ఐపిఎస్ ముందు హాజరు పరచగా, గౌరవ మేజిస్ట్రేట్ & డీసీపీ అతనిని ఏం సి నం.26/2025, తేది: 21.03.2025 ప్రకారం ఒక సంవత్సర కాలానికి బైండ్ ఓవర్ (సత్ప్రవర్తన) చేయడం జరిగింది అలాగే అతనికి మరొకసారి శిక్ష తప్పదని హెచ్చరించారు కానీ సదరు రౌడీ షీటర్ ఆ ఉత్తర్వులను ఉల్లంఘించి, మరలా తేది: 13.04.2025 నాడు క్రైమ్ నెంబర్. 291/2025 U/s 109(1) r/w 3(5) బి.ఎన్.ఎస్ ఆఫ్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ సైబరాబాద్ నేరంలో పాల్గొన్నాడు. అందువల్ల అత్తాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ కే. నాగేశ్వర రావు సదరు రౌడీ షీటర్‌ను గౌరవ ప్రత్యేక కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ కం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, రాజేంద్రనగర్ జోన్, సైబరాబాద్ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ముందు హాజరు పరచగా, గౌరవ మేజిస్ట్రేట్ & డిసిపి అతడు బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 136 ప్రకారం బైండ్ ఓవర్ (సత్ప్రవర్తన) నిబంధనలను ఉల్లంఘించినట్లు విశ్వసించినారు. అందుచేత అతనిని ఈ రోజు తేది: 05.01.2026 నాడు బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 141(1)(b) ప్రకారం రిమాండ్‌కు తరలించడమైనది.

## అంతర్జాతీయ రోడ్ సేఫ్టీ మహోత్సవం

**2026 సందర్భంగా అవగాహన కార్యక్రమం**




**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :** అంతర్జాతీయ రోడ్ సేఫ్టీ మహోత్సవం-2026 సందర్భంగా బండ్లగూడలోని రాజీవ్ సభ భవన్ గ్రేటర్ కమ్యూనిటీలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది కాలనీ వాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ.. వాహనదారులకు, ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలు, ప్రమాదాల నివారణ, అలాగే సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యం పెంచి, రోడ్డు ప్రమాదాల నివారణకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్,సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. మైనర్ బాలులకు వాహనాలు ఇచ్చిన వారిపై, అలాగే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు నిబంధన ఉల్లంఘించిన వారిపై మోటార్ వాహన చట్టం 1988 (సవరణ 2019 )ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో నాగోల్ ఎంవీఐ అనిత, ఏఎంవీఐ వేణు, ఏఎంవీఐ ప్రసాద్, ఏఎంవీఐ అభిలాష్తో పాటు కాలనీ సీ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ సంధ్యారాణి, సభ్యులు అబీద్ హుస్సేన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి మృతి



**రంగారెడ్డి, విశాలభారతి:** రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామ సమీపంలో సోమవారం చోటుచేసుకుంది.రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం చిన్న ఉమ్మెంత్యాల గ్రామానికి చెందిన పద్మారం నరేందర్(28) తండ్రి రామచంద్రయ్య,లింగారెడ్డిగూడ గ్రామ సమీపంలోని రైలు కిందపడి చనిపోయిండు. షాద్నగర్ స్టేషన్ మాస్టర్ ఠాగూర్ ఫిర్యాదు మేరకు రైల్వే కానిస్టేబుల్ డి.మల్లేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మృతుడికి భార్య స్వప్న, ఒక బాబు,పాప గలరు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రోడ్ సేఫ్టీపై ప్రజలకు అవగాహన కార్యక్రమం




**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నేషనల్ రోడ్ సేఫ్టీపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని హయత్ నగర్ మదర్ డైరీ ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మదర్ డైరీ ఏరియా ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన సూచనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ.. జనవరి 1 నుంచి 31 వరకు నేషనల్ రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలకు రోడ్ సేఫ్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. మైనర్ బాలులకు వాహనాలు ఇచ్చిన వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై, అలాగే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధన ఉల్లగించిన వారిపై మోటార్ వాహన చట్టం 1988 (సవరణ 2019) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అతివేగంతో వాహనాలు నడిపితే సెక్షన్ 183, ప్రమాదకరంగా వాహనం నడిపితే సెక్షన్184, మద్యం సేవించి వాహనం నడిపితే సెక్షన్ 185, హెల్మెట్ ధరించకపోతే సెక్షన్ 194డి, సీట్ బెల్ట్ ధరించకపోతే సెక్షన్ 194బి, మైనర్ బాలులకు వాహనాలు ఇచ్చిన యాజమాన్యాలపై సెక్షన్ 199a అవసరమైతే వాహనాలను సీజ్ కు సెక్షన్ 25 ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# అక్రమానికి అడవిని అమ్మేశారు

- కాసుల కక్కుర్తికి వన్య ప్రాణులను చంపేశారు
- మామూళ్ల మత్తులో అటవీ అధికారులు
- జలపాతాలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా
- ఇసుక మాఫియాకు అండగా ఉన్న అధికారులను వదిలిపెట్టం
- వందలాది గిరిజనులతో ఎఫ్ డి ఓ కార్యాలయాన్ని దిగ్బంధిస్తాం
- అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ



**మణుగూరు, విశాలభారతి :**

పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో అటవీశాఖ అధికారుల ఆగడాలకు అడ్డులేకుండా పోతోందని.. అటవీ భూములను అక్రమంగా అమ్ముకుంటున్నారని, వన్యప్రాణులకు రక్షణ కల్పించాల్సిన అధికారులు కాసుల కక్కుర్తికి అడవులను ధ్వంసం చేస్తున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. సోమవారం మణుగూరులోని రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో ఆమె మాట్లాడారు.ఇసుక అక్రమార్కుల కోసం అడవిని అమ్మేస్తూ ఉంటే చూస్తూ ఊరుకోమన్నారు.మండలంలోని గనిబోయిన గుంపులో అటవీ భూమికి అక్రమంగా పట్టాలు ఎలా సృష్టించారో అటవీశాఖ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అటవీ భూముల అమ్మకాల వెనుక ఎంతటి వారున్న..వారి వెనుక ఎంతమంది అధికారుల హస్తం ఉందో అన్నీ బయటకు వస్తాయన్నారు. అటవీ భూములకు దొంగ పట్టాలు పుట్టించిన వారితో పాటు ఇందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని అటవీ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇసుక లారీల వల్ల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్న యుద్ధప్రాతిపదికన ఇసుక లారీల కోసం సహజ సిద్ధమైన అడవిని నరికి చెక్ పోస్టు ఏర్పాటు చేసి లారీల దగ్గర డబ్బులు వసూళ్లు చేసిన ఫారెస్ట్ అధికారులపై అటవీ సెక్షన్ల క్రింద వారిని శిక్షించాలని సరోజ డిమాండ్ చేశారు. అనుమతులు ఉన్నాయంటూ స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో అడవిని నాశనం చేశారని ఆరోపించారు. అడవిని కాపాడాల్సిన అటవీ రక్షణ అధికారులు అడవినే భక్షిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇసుక ర్యాంపులకు అనుమతులున్నాయని చెప్పిన అధికారులు ఆ తరువాత జలపాతాలకు దారి అంటూ గేట్లు పెట్టి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆమె ఆరోపించారు. నరికిన చెట్లకు, నిర్మించిన రోడ్లకు సంబంధించిన అన్ని అనుమతులను ప్రజల ముందుంచాలని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర అటవీ ఉన్నతాధికారులను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని పూనెం సరోజ స్పష్టం చేశారు. గనిబోయిన గుంపులోని బడా బాబులకు ధారాదత్తం చేసిన అటవీ భూమిని నిరుపేద గిరిజనులకు పంచాలన్నారు.ఇసుక కాంట్రాక్టర్ల దగ్గర తీసుకున్న ముడుపుల వ్యవహారం బయటకు వస్తుందని అటవీశాఖ అధికారులు జలపాతాలకు దారి అని బోర్డు పెట్టి గేట్లను ఏర్పాటు చేసి..అక్రమాన్ని సక్రమం చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు.సమస్యను వెంటనే పరిష్కరించకపోతే వందలాదిగా గిరిజనులతో మణుగూరు ఎఫ్‌డీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సరోజ హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఎండి. షబానా,రెడ్డిబోయిన రేణుక, సౌజన్య డాకూరి,తదితరులు పాల్గొన్నారు.

## రెండు స్కూల్ బస్సులు సీజ్

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు
- వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్




**ఖమ్మం, విశాలభారతి:**

విద్యా సంస్థల నిర్వాహకులు పాఠశాలలో కళాశాలలో ఏర్పాటు చేసుకున్న బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ కలిగి ఉండాలి. వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. 37వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా 5 రోజు వైరాలో స్కూల్ బస్సులను తనిఖీ నిర్వహించారు.భాగంగా ఫిట్నెస్ లేకుండా పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్తున్న వాహనాలపై తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని రెండు స్కూలు బస్సులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వైరా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ. వరప్రసాద్ మాట్లాడుతూ.. పాఠశాల యాజమాన్యాలు ప్రతి బస్సు ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే విద్యార్థులను ఎక్కించుకోవాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలియజేశారు. విద్యాసంస్థల నిర్వాహకులు పాఠశాల బస్సులను తప్పనిసరిగా ఫిట్నెస్ చేపించుకోవాలి. దాంతోపాటు బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టు ఫైర్ కిట్టు తప్పనిసరిగా ఉండాలి. అలా లేకపోతే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడం జరగదు. ప్రతి బస్సుకు అనుభవజ్ఞులైన లైసెన్స్ కలిగిన డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలి. ప్రతి బస్సుకు డ్రైవర్తోపాటు మరో వ్యక్తి ఫుట్ బోర్డ్ వద్ద ఉండాలి. విద్యా సంస్థల బస్సులు నడిపే డ్రైవర్లు మద్యం మత్తులో బస్సులు తోల వద్దని సూచించారు. అదే విధంగా విద్యాసంస్థల వాహనాల్లో లౌడ్ స్పీకర్స్ లాంటివి ఏర్పాటు చేయవద్దని వరప్రసాద్ తెలిపారు. ప్రతి పాఠశాల. కళాశాల బస్సులు ఫిట్నెస్ తోపాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా బస్సుల్లో పరిమితికి మించి పిల్లలను ఎక్కించిన అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎల్. రాజశేఖర్,అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ స్పాట్కస్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డు ఆలీ వైరా రవాణా శాఖ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పోడుపట్టాలు మంజూరు చేయాలి

**పినపాక నియోజకవర్గ పలు అభివృద్ధి పనులపై సీఎం కి వినతి**



**మణుగూరు, విశాలభారతి:**

పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి నియోజకవర్గానికి సంబంధించిన కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలపై విస్తృతంగా విన్నవించారు. పులుసుబంత ఎత్తిపోతల పథకానికి నిధులు మంజూరు చేయాలని, అలాగే భూపతిరావుపేట, చింతల బయ్యారం, అన్నారం ప్రాంతాల్లో గోదావరి ఆధారిత ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం సమర్పించారు. అదే విధంగా కిన్నెరసాని నదిపై ఎత్తిపోతల పథకాలు, జిల్లేరు వాగు, మల్లన్న వాగు, 7 మేకల వాగులపై సాగునీటి పథకాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా టేకులపల్లి మండలంలో ఉన్న ఐసిడిఎస్ ప్రాజెక్టును విభజించి, గుండాల మరియు ఆళ్లపల్లి మండలాలను కలిపి కొత్త ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా టేకులపల్లి పీఎస్ సర్కిల్ పరిధిలో ఉన్న ఆళ్లపల్లి మండలాన్ని గుండాల సర్కిల్‌లో కలపాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఫారెస్ట్ అనుమతులు లేక నిలిచిపోయిన అభివృద్ధి పనులకు తక్షణమే అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయాలని, అలాగే భవిష్యత్ అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతులు సులభంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి ని కోరారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల్లో కొత్త ప్రభుత్వ జూనియర్ కాలేజీలు మంజూరు చేయాలని, ప్రజారోగ్య వ్యవస్థ బలోపేతం కోసం సారాపాక, మొండికుంట, రామానుజవరం ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా గత అనేక సంవత్సరాలుగా అటవీ ప్రాంతాల్లో సాగు చేసుకుంటున్న గిరిజన మరియు రైతులకు పోడుపట్టాలు మంజూరు చేయాలని, వారి జీవనోపాధి భద్రతకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి వివరించారు. పినపాక నియోజకవర్గంలో ఉన్న పలు కీలక సమస్యలు, అభివృద్ధి అవసరాలను సమగ్రంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఎంతటి వారికైనా సంతతో తప్పని తిప్పలు

**సంతలో ఇరుక్కుపోయిన తహసిల్దార్ వాహనం**



**అశ్వాపురం, విశాలభారతి:**

అశ్వాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి నుండి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి దారి మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ప్రతి సోమవారం నిర్వహిస్తున్న వారాంతపు సంత ట్రాఫిక్ తో ఎంతటి వారి కైనా తిప్పలు తప్పడం లేదు. కూరగాయల కొట్లన్నీ రోడ్డుపైనే నిర్వహించడంతో వివిధ రకాల వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి సుమారు 9 గంటల వరకు సంతకు మండలం నుండి పెద్ద ఎత్తున జనాలు రావడంతో రోడ్డు మొత్తం కిక్కిరిసిపోయి మనుషులే నడవలేనంత ఇబ్బందికరంగా ఉంటుంది. రోడ్డుకు రెండు పక్కల కూరగాయలతో పాటు ఇతర దుకాణాలు నిర్వహించనుండడంతో ట్రాఫిక్ తో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇక సంతకు వచ్చే వాహనాలను కూడా ఎక్కడ నిలుపుకోవాలో అర్థం కాక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో నిర్వహించే సంతకు వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు రావడంతో వీటిని కొనుగోలు చేసేందుకు మండలం నుండే కాక ఇతర మండలాల నుంచి కూడా మహిళలు ఉచిత బస్సులను ఎక్కి రావడం మరో విశేషం. అయితే సాయంత్రం కార్యాలయంలో పనులు ముగించుకొని కారులో వస్తున్న తహసిల్దార్ కారుకు కూడా ఎదురుగా వచ్చే వాహనాలు దారి ఇవ్వకపోవడంతో ఆయనే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పక్కనే ఆర్టీసీ బస్టాండుకు సంబంధించిన స్థలం పెద్ద ఎత్తున ఉంది. సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరిపి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంత నిర్వహణ చేపడితే ఎవరికి ఇబ్బందులు ఉండవని, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై నిర్వహణ చేపడుతున్న వారాంతపు సంతను బస్టాండ్ ఆవరణలోకి మార్చేలా చర్యలు చేపట్టి, ప్రతి వారం వాహనదారులు పడుతున్న ఇబ్బందుల నుండి వారిని విముక్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

## అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్

**తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, విశాలభారతి:** రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శాంతి నగర్ దేవాలయం లో 41 రోజుల అయ్యప్ప దీక్ష విజయవతంగా పూర్తి చేసుకొని ఇరుముడి పూజ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఇరుముడి కార్యక్రమంలో భాగంగా శబరి మలై అయ్యప్ప స్వామి దేవాలయాన్నికి బయల్దేరిన డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్ మరియు అయ్యప్ప స్వాములను ఘనంగా శాలువాతో సత్కరించి స్వాములను సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురు స్వామి రవీందర్ స్వామి, బల్ల శ్రీధర్ స్వామి, చందు స్వామి, మరియు సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాగోల్ ఇన్స్పెక్టర్




**విశాలభారతి, అబ్దుల్లాపూర్మెట్ :** బండ్లగూడ పరిధిలోని కేతన అవెన్యూ కాలనీలో 16 కమ్యూనిటీ సీసీ కెమెరాలను ప్రారంభించినట్లు నాగోల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. కాలనీ వాసుల సహకారం, అలాగే నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ అందించిన ఆర్థిక సహకారంతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల కాలనీల్లో భద్రత మరింత మెరుగుపడుతుందని, నేరాల నియంత్రణకు, అనుమానాస్పద ఘటనలను గుర్తించేందుకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములైతే శాంతి భద్రతలు మరింత పటిష్టమవుతాయని తెలిపారు.కాలనీ భద్రత దృష్ట్యా ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఇన్స్పెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ చంద్రబాబు, ధనుంజయ్, హరి, సిర్వి అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బంచరాయితండలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

**ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ సేవాభావానికి ప్రశంసలు**



**కురవి, విశాలభారతి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం బంచరాయితండాలో సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్‌ఎఫ్) చెక్కు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ గారి సహకారంతో మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సర్పంచ్ కమ్లి పుల్యా నాయక్, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో లబ్ధిదారురాలు లూనావత్ కమిలి (రాంజా) లకు అందజేశారు. ఆపద సమయంలో ప్రభుత్వం పేద కుటుంబాలకు అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో భరోసానిస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా అనారోగ్యం, అనివార్య పరిస్థితుల్లో సీఎంఆర్‌ఎఫ్ నిధులు పేద ప్రజలకు ప్రాణాధారంగా మారుతున్నాయని తెలిపారు. ప్రజల కష్టాలను గమనించి వెంటనే స్పందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ గారి సేవాభావానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ విజయ్ నాయక్, 7వ వార్డు సభ్యుడు బానోతు విజయ్, 2వ వార్డు సభ్యురాలు బాదావత్ స్వరూప, మాజీ సర్పంచ్ లూనావత్ పున్నం, లూనావత్ చందు, యువ నాయకులు బాదావత్ రంజిత్ నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామ స్థాయిలో ఫలితాలు ఇస్తున్నాయని, ప్రజలకు అండగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు.

## ఉప సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే



**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని నేలపట్ల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఎన్నికైన చిన్నం బాలరాజు కురుమ మరియు పాలకవర్గ సభ్యులు నాయకులు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి.తదనంతరం పాలకవర్గ సభ్యులు గుర్రం ప్రమోద్ కుమార్,దబ్బటి ఉపేందర్ గౌడ్,కత్తుల సాయికుమార్,బుట్టి స్రవంతిబాలరాజు ముదిరాజ్,పార అనసూయశ్యామ్ ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేయడం జరిగింది. తదనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యపై అనునిత్యం పోరాడాలని, ప్రజల సమస్యనే ఏజెండాగా పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి ఆంజనేయులు గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పబ్బతి వెంకటేషంగౌడ్,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బుట్టి కృష్ణ ముదిరాజ్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బూడిద ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**అడవిదేవులపల్లి, విశాలభారతి:** అడవిదేవులపల్లి మండలంలో అర్హత కలిగిన లబ్ధిదరూలకు వెంటనే ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలి. అదేవిధంగా ఒకే కుటుంబంకి చెందిన వారు అందరూ ఇల్లు కట్టుకొనే పరిస్థితి లేక ఒక్కటే ఇంట్లో ఉంటే వారిని కూడా అనర్హతగా గుర్తించి యల్ త్రి (L 3) లో చేర్చడం వలన వారు ఇందిరామ్మా ఇల్లు కట్టుకోలేక నిరుపేదలు ఒక్కే కుటుంబంలో ఉండలేక పోతున్నారు. ఈ విషయం మండలం ఎంపీడీఓ గుర్తించి మళ్ళీ సర్వే చేపించి అర్హులైన నిరుపేద లైన ఎస్సీ.ఎస్టి. బీసీ. మైనారిటీ. లను గుర్తించి ఇందిరామ్మా ఇల్లులు మంజూరు చేయాలని బంగారుకుంట తండ బంగారు నాయక్ అన్నారు.



# నటి రాశికి క్షమాపణలు చెప్పిన అనసూయ

నటి రాశి  కి అనసూయ క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు సోషల్ మీడియలో పోస్టు పెట్టారు. మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. దానిపై స్పందిస్తూ రాశి ఇటీవల ఓ వీడియో విడుదల చేశారు. కొన్నాళ్ల క్రితం ఓ టీవీ కార్యక్రమంలో అనసూయ తనను కించపరిచేలా మాట్లాడారంటూ అందులో మండిపడ్డారు. ఈ క్రమంలోనే అనసూయ రియాక్ట్ అవుతూ.. ఓ నోట్ విడుదల చేసి క్షమాపణ చెప్పారు. అప్పుడున్న పరిస్థితుల్లో దానిని నిలదీసే శక్తి తనకు లేదన్నారు. ఆ తర్వాత తనలో మార్పు మొదలైందని తెలిపారు. తన తప్పును అంగీకరిస్తున్నానని అందుకు క్షమించమని కోరారు. "వెనక్కి వెళ్లి ఇప్పుడు దాన్ని సరిదిద్దలేను. కొన్నాళ్ల తర్వాత నాలో వచ్చిన మార్పును మీరు గమనించవచ్చు. మహిళలందరి భద్రత గురించి గట్టిగా మాట్లాడుతున్న నాకు వ్యతిరేకంగా అప్పటి మాటలు గుర్తు చేస్తూ ద్వేషపూరిత ప్రచారం చేస్తున్నారు. నన్ను అవమానించడానికి ఉపయోగిస్తున్న ఈ కథనాలు మీకు ఎంత ఇబ్బందికరంగా ఉన్నాయో ఊహించగలను. నా బాధ్యతగా తప్పని అంగీకరిస్తూ మీకు క్షమాపణ చెబుతున్నా" అని అనసూయ నోట్‌లో పేర్కొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.